

సూర్య నేటి దినపత్రిక

www.suryaa.com

గురువారం 26-6-2025 పేజీలు: 17

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం



### జిల్లా పార్టీ పరిస్థితిపై

## జగన్‌కు ధర్మాన నివేదిక



- కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత
- ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగన్ సూచన

**నరసన్నపేట, జూన్ 24, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం బుధవారం తాడేపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ (తరువాయి 2వ పేజీలో)




## మాస్టర్ ప్లాన్‌లో మార్పులు షురూ..!

- వీఎంఆర్‌డీఏ మాస్టర్‌ప్లాన్-2041 సవరణలపై ప్రభుత్వం దృష్టి
- మే 22 నుంచి జూన్ 21 వరకు అభ్యంతరాలు స్వీకరణ
- త్వరలోనే ఫిర్యాదుల పరిశీలన.. అనంతరం కమిటీలో చర్చ
- మొత్తం ప్రక్రియకు రెండు, మూడు నెలలు పట్టే అవకాశం

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(వీఎంఆర్‌డీఏ) మాస్టర్‌ప్లాన్-2041 సవరణలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమాలకు అడ్డుకట్టవేసే ఆలోచనలో ఉంది. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాల మేరకు అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలని నిర్ణయించింది. గతంలో ఈ బృహత్తర ప్రణాళికను వైఎస్సార్సీపీకి అనుకూలంగా చేశారన్న ఆరోపణల నేపథ్యంలో వాటిలో సవరణలు (తరువాయి 2వ పేజీలో)






## రూ. కోట్ల విలువైన రేషన్ బియ్యం పట్టివేత

- అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ షిప్పింగ్ కంపెనీలు
- నాలుగు లారీలతో పాటు 623 మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్
- కేసుల నుంచి తప్పించాలని పౌర సరఫరాల అధికారులపై పెద్దల ఒత్తిడి



**విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్ :** రేషన్ బియ్యాన్ని అనేక ఏళ్లుగా గుట్టు చప్పుడు కాకుండా తరలించేస్తున్న షిప్పింగ్ కంపెనీలకు ఉచ్చు బిగుస్తోంది. గత కొద్ది రోజులుగా పౌర సరఫరాల శాఖ అధికారులు వారికి ఊపిరాడకుండా చేస్తున్నారు. రూ. కోట్ల విలువైన రేషన్ బియ్యాన్ని అధికారులు సీజ్ చేశారు. అక్రమ రవాణా చేస్తున్న షిప్పింగ్ కంపెనీలపై కేసులు పెట్టకుండా రాజకీయ నేతల ద్వారా ఒత్తిళ్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి అధికారులు అందించిన (తరువాయి 2వ పేజీలో)

## ఇక నుంచి ఏడాదికి రెండుసార్లు సీబీఎస్ఈ టెన్త్ బోర్డు పరీక్షలు

**విశాఖపట్నం, జూన్ 25, మేజర్ న్యూస్:** ఇక నుంచి ఏడాదికి రెండుసార్లు సీబీఎస్ఈ టెన్త్ బోర్డు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని పరీక్షల కంట్రోలర్ సంయమ్ భరద్వాజ్ తెలిపారు. దీని వలన మొదటిసారి మంచి మార్కులు రానివారికి రెండోసారి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ ఏడాది మొదటి పరీక్ష ఫిబ్రవరిలో, రెండో పరీక్ష మేలో జరగనున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి పరీక్ష ఫలితాలు ఏప్రిల్‌లో, మే పరీక్ష ఫలితాలు జూన్‌లో వెల్లడిస్తామని ఆయన తెలియజేశారు.





కీ॥శే॥ బోయిన ప్రేమకుమారి గారు
(W/o లేటు బోయిన రమణమూర్తి)
మరణం : 15. 06.2025

ఆదర్శమూర్తికి అశ్రుతాంజలి



ప్రేమానురాగాలకు ప్రతిరూపం - మీరే మాకు ఆదర్శం
మీరు చూపిన బాటలో పయనిస్తాం. మీ మధుర స్మృతులు
మా మదిలో పదిలంగా దాచుకుంటాం దివి నుండి మమ్ములను
దీవిస్తూ ఉంటారని ఆశిస్తూ.. అశ్రునయనాలతో.... కీ॥శే॥ బోయిన రమణమూర్తి

కుమారులు :
బోయిన గోవిందరాజులు, రాష్ట్ర కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ కళింగ వైశ్య రాష్ట్ర అధ్యక్షులు
బోయిన సత్యానందం, రిటైర్డ్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్
బోయిన గోపాలకృష్ణమూర్తి, బిజినెస్
బోయిన మన్మధరావు
వైస్ ప్రెసిడెంట్ (రిటైర్డ్), ఫోరెక్స్, యాక్సిస్‌బ్యాంక్
బోయిన రమేష్, మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్
ప్రెసిడెంట్ - శ్రీకాకుళం జిల్లా రైస్‌మిల్లర్ల అసోయేషన్
బోయిన బధ్రీనాథ్ (M Tech, MSc లండన్)

కోడళ్లు :
శారద, మాజీ సర్పంచ్, కోటబొమ్మాళి
శైలజ
సుజాత
మంజుల
మీరాబాయి
శ్రీవాణి (MSc, లండన్)

కుమార్తె: అలివేలు మంగమ్మ
అల్లుడు : బోటు కృష్ణారావు, చార్టర్డ్ అకౌంటెంట్

మనుమలు :
బోయిన సత్య శ్రీనివాస్ (B.Tech, M.S ఆస్ట్రేలియా)
బోయిన నాగరాజు (B.Tech, M.S)
బోయిన మిథిలేష్ (B.Tech, MBA)
బోయిన ఋత్విక్, (B Tech, MBA)
బోయిన సంపత్ (చార్టర్డ్ అకౌంటెంట్)
బోయిన శ్రేయస్ (A.C.A - London)
బోటు రామశేషు (BSc, MSc - USA)
వెంకటేష్, (BSc, PhD Chemistry - USA)

మనుమరాళ్లు
సాహితి (MBA)
స్నేహిత (B Tech)
ప్రవల్య, (MBBS, MD)
సాయి మాధురి (B Tech)
మానస, (IIIT B Tech Mech)
శ్రుతి, (B Tech)
శ్రావణి (MSc - USA)

పిల్లలు :
దీక్షా,
లక్ష్మణ్ రామన్ రాజ్
శేషన్
మన్విత, రితవ్ ఆర్యన్
అదిత

వేణుగోపాలస్వామి, చార్టర్డ్ అకౌంటెంట్ కుమార్తెలు : మాయ, దివ్య

మనుమరాళ్లు :
కోరాడ షర్మిళ, (MBA) — మనుమలు (ఇంటి అల్లుళ్లు) వెంకట మురళీకృష్ణ, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
కుమార్తెలు : త్రిషా గుప్తా, (B Tech), న్యాసగుప్త
వారణాశిసాయిస్వరూప, (M Tech) — వేణుగోపాల స్వామి, చార్టర్డ్ అకౌంటెంట్
కుమార్తెలు : సిరిసంపద, (MBBS) వేదశ్రీ
గుడ్ల షాలిని, (BA, French Professor) — గుడ్ల శ్రీనివాస్, బిటెక్
కుమారులు : సార్య శేఖర్, శ్రీయాన్
ఊబ్బ అనూష (B Pharm) — శ్రీధర్ (M Tech)
కుమార్తె : నైనిక, కుమారుడు : ప్రియాంశ్
వారణాశి మూర్తిక, (B Tech) — అనిల్ శంకర్, చార్టర్డ్ అకౌంటెంట్
కుమార్తె : కాశ్వి సరోజిని, కుమారుడు : క్రిషవ్ ఆర్యన్
సాన మౌనిక (B Com , ACCA) — సాన శ్రీహర్ష (BBM, PG in SCM)
బోయిన సలోని, (UCL BSc, CIMA) -

పెద్దకర్మ: తే 26-06-2025 ది గురువారం వైకుంఠ సమారాధన వారి రైస్ మిల్లు వద్ద జరుగును

## విశాఖ అభివృద్ధికి

# హెచ్‌పీసీఎల్ రూ. 8.75 కోట్ల విరాళం



- పశ్చిమ ఎమ్మెల్యే, విప్ గణబాబు ప్రత్యేక చొరవతో ముందుకొచ్చిన అధికారులు
- జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సమక్షంలో ఒప్పందాలు

**విశాఖపట్నం, జూన్ 25, మేజర్ న్యూస్:** జిల్లాలోని పలు అభివృద్ధి పనులు, అగ్నిమాపక వాహనాల కొనుగోలు నిమిత్తం హెచ్.పి.సి.ఎల్. సంస్థ జిల్లా యంత్రాంగానికి రూ. 8.75 కోట్ల విరాళం ప్రకటించింది. ఈ మేరకు పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు సమక్షంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ లతో సదరు సంస్థ ప్రతినిధులు కలెక్టర్ ఛాంబర్లో బుధవారం సాయంత్రం ఒప్పందాలు కుదుర్చుకున్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని గుల్లలపాలెం, రామ నగర్ లలో డ్రెయిన్లు నిర్మించేందుకు జీవీఎంసీకి రూ. 8 కోట్లు అందించింది. అలాగే ఆధునిక సదుపాయాలు కలిగిన మూడు మిస్ట్ అగ్నిమాపక యంత్రాలను కొనుగోలు చేసుందుకు గాను జిల్లా యంత్రాంగానికి రూ. 75 లక్షల ఆర్థిక సాయం అందజేసింది. సంబంధిత పత్రాలను మార్చుకున్న అధికారులు, వాటిపై సంతకాలు చేశారు. జిల్లా అభివృద్ధికి ముందుకొచ్చిన హెచ్.పి.సి.ఎల్. సంస్థ ప్రతినిధులకు విప్ గణబాబు, కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ ధన్యావాదాలు తెలిపారు. ఎంఓయూల కార్యక్రమంలో హెచ్.ఆర్. సీజీఎం జి. కిరణ్ కుమార్, ఈడీ రామనాథన్ రామకృష్ణణ్, పీఆర్వో కాళీ నర్శింహం పాల్గొన్నారు.

## మా స్థలాన్ని అక్రమిచేందుకు ప్రయత్నం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండి

**అధికారులకు పిర్యాదు చేసిన రేగ గ్రామస్తులు**



**పూసపాటిరేగ, జూన్ 25, మేజర్ న్యూస్:** మండలంలోని రేగ గ్రామానికి చెందిన రైతులు బుధవారం ఎల్ కోట తహసీల్దార్ ని పోలీసు అధికారులను కలిసి తమ స్థలాన్ని గ్రామానికి చెందిన శ్రీరాములనే వ్యక్తి అన్యాయంగా ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాడని దీనిని నివారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ రేగ గ్రామానికి చెందిన రైతులు వింత పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 3 లో రాళ్ళ గుట్ట పేరుతో గల పోరంబోకు స్థలం లో గడచిన 40 ఏళ్ల గా పశువుల పాకలు వేసుకుని జీవనం సాగిస్తుండగా ఇదే గ్రామానికి చెందిన ఎ స్ సి సామజిక వర్గానికి చెందిన డెంకాడ శ్రీరాములు కూడా మాకు దగ్గర లో నివాసం వుంటున్నాడు అయితే అతనికి గల స్థలం లో ఉంటూనే గత కొద్దీ కాలం నుంచి మేము పశువులు కట్టే స్థలాన్ని కూడా దౌర్జన్యము ఆక్రమించే ప్రయత్నం చేస్తూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నట్లు పెనుగంటి దేముడు పెనుగంటి కృష్ణ లు గ్రామ పెద్దలతో కలిసి వచ్చి అధికారులకు పిర్యాదు చేసారు అడిగితె ఏస్ సి ఎస్ టి అట్రాసిటీ కేసు పెడతాను అని బెదిరింపులకు గురి చేస్తున్నాడని బి సి సామాజిక వర్గం కి చెందిన వారం కనుక మమ్ములను కేసుల పేరుతో బెదిరిస్తున్నారు అని వాపోయారు పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకుని కూడా దానిని ఊళ్ళంగించి దౌర్జన్యం చేస్తున్నట్లు పిర్యాదు లో పేర్కొన్నారు ఈ సందర్బంగా సమస్య పరిస్కారనికి గ్రామానికి వస్తామని తహసీల్దార్ తెలిపారు అవసరం అయితే పోలీసుల సహాయం తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తాజా ఎంపీటీసీ గణేష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈశ్వర రావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# మాస్టర్ ప్లాన్‌లో మార్పులు షురూ.!

చేసేందుకు ఉపక్రమిస్తోంది.

### మాస్టర్‌ప్లాన్‌పై అనేక ఆరోపణలు

విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో 4,380 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణానికి వీఎంఆర్డీఏ 2041-మాస్టర్ ప్లాన్ తయారు చేసింది. ఇది 2021 నవంబర్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి అనుచరులకు లబ్ధి చేకూరేలా ఈ ప్లాన్‌ను తయారు చేశారని కూటమి నేతలు ఎన్నికల ముందు నుంచి ఆరోపిస్తూనే వచ్చారు. సామాన్యుల అభ్యర్థనలను పట్టించుకోకుండా వైఎస్సార్సీపీలోని కొందరికి అనుకూలంగా మార్పులు, చేర్పులు జరిపి ఇష్టానుసారంగా చేశారన్న విమర్శలు చేశారు. వారి భూముల విలువ పెంచుకునేలా మార్పులు చేశారని ఆరోపించారు. రోడ్లు ఎటువెళ్తాయో ముందే తెలుసుకొని ఆయా ప్రాంతాల్లో భారీగా స్థలాలు కొనుగోలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. భీమిలి-భోగాపురం 6 వరుసల రహదారికి ఇరువైపులా నేతలు కొనుగోలు చేసిన స్థలాలకు ఆనుకొని రోడ్డు వెళ్లేలా చేసుకున్నారన్న వార్తలు వినిపించాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల నుంచి మరోసారి అభ్యంతరాలు స్వీకరించి పారదర్శకంగా మాస్టర్‌ప్లాన్‌ను తయారు చేస్తామని ప్రకటించారు.

### గతంలోనూ మార్పులు

గతంలో వుడా అనుమతించిన లేఅవుట్లలో కొన్న ప్లాట్లు మీదుగా చాలా రోడ్లు ప్రతిపాదించారు. భీమిలి, భోగాపురం, ఇతర మండలాల్లో వేల మంది కొనుగోలు చేసిన ప్లాట్లు నష్టపోయారు. ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసిన స్థలాలను గ్రీన్ బెల్ట్ కింద, మరికొన్ని ప్రభుత్వ స్థలాలు కింద మార్చేశారు. వీటన్నింటితోపాటు ప్రజా ప్రతినిధులు, సామాన్య జనం ఇచ్చిన అర్జీలు పరిగణలోకి తీసుకొని బృహత్తర ప్రణాళికలో మార్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ

అధికారం చేపట్టిన వెంటనే మాస్టర్‌ప్లాన్-2041పై దృష్టి పెట్టారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల వ్యవస్థ-పీజీఆర్ఎస్‌లో తరచూ ఫిర్యాదులు వస్తుండడంపై మొత్తం మాస్టర్ ప్లాన్‌ను పునఃపరిశీలించాలని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. మే 22వ తేదీ నుంచి ఈ నెల 21వ తేదీ వరకు మాస్టర్‌ప్లాన్‌పై మరోసారి ప్రజల నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించారు. దీనికి మొత్తంగా 755 అభ్యంతరాలు వచ్చాయి. వాటిని ప్రాంతాలు, సమస్యల ఆధారంగా వేరు చేయనున్నారు. త్వరలోనే వాటిని పరిశీలించి తుది అంశాలను కమిటీలో చర్చరించనున్నారు. కమిటీ తుది నిర్ణయం మేరకు మళ్లీ మాస్టర్‌ప్లాన్-2041లో సవరణలు చేయనున్నారు. ఈ ప్రక్రియకు రెండు నుంచి మూడు నెలలు సమయం పట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో మార్పులు, చేర్పులు తర్వాత తుది బృహత్తర ప్రణాళికలను ప్రకటించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# రేషన్ బియ్యం పట్టివేత

వివరాలిలా ఉన్నాయి. ప్రజా పంపిణీ బియ్యము పోర్ట్ ఏరియాలో అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన విస్వసనీయ సమాచారము మేరకు పౌర సరఫరాల అధికారుల బృందం ఇటీవల కంటెయినర్ ఫ్రైట్ స్టేషన్స్ (సీఎఫ్ఎస్) కొన్నింటిని ఆకస్మిక తనిఖీ చేసింది. ఈ నెల 23న చిన ములగాడలో ఉన్న మెస్సర్స్ శ్రావణ్ పిప్పింగ్ సర్వీసెస్‌ను తనిఖీ చేయగా మూడు లారీల నుండి దించిన 115 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కంట్కెనర్‌లలో ఉంచబడిన ఆదాని ఎక్స్పోర్టర్ (ఏజెంట్- శ్రీ షిప్పింగ్) దిగా గుర్తించారు. మరో లారీలో నిల్వ ఉంచిన 35 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని మెస్సర్స్ స్పాంజ్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఏజెంట్ - లోటస్ షిప్పింగ్ సర్వీసెస్‌గా గుర్తించారు. అనుమానిత 150 మెట్రిక్ టన్నుల బియ్యము యొక్క నమూనాలను సేకరించి ల్యాబ్ టెస్టింగ్ కోసం పంపించారు. ఈ నెల 24వ తేదీన చేసిన ఆకస్మిక తనిఖీలలో మెస్సర్స్ గేటు వే ఈస్ట్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, సీఎఫ్ఎస్ విశాఖ పోర్టు ట్రస్ట్ షీలానగర్ నందు 156 మెట్రిక్ టన్నుల అనుమానిత పీడీఎస్ బియ్యము మెస్సర్స్ శ్రీరామ్ ఫుడ్ ఇండస్ట్రీ నాగపూర్ మహా రాష్ట్ర ద్వారా సరఫరా చేయబడిన ఆరు కంట్కెనర్లను గుర్తించారు. అలాగే పంచవటి టోల్ గేటు వద్ద ఛత్తీస్‌గఢ్ నుంచి 4 లారీల ద్వారా ఉన్న 167 మెట్రిక్ టన్నుల అనుమానిత పీడీఎస్ బియ్యముగా గుర్తించారు. ప్రజా పంపిణి బియ్యమును అక్రమముగా రవాణా చేయుట, నిల్వ ఉంచిన యెడల వారిపై నిత్యావసర సరుకుల చట్టం ప్రకారము 6-ఏ కేసులు మరియు బీఎన్ఎస్ యాక్టు ప్రకారము క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

### గాజువాకలో రేషన్ బియ్యం స్వాధీనం

గాజువాకలో భారీ ఎత్తున రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మూడు లారీలు, ఒక కంట్కెనర్ పట్టుకున్నారు. గాజువాకలో భారీ ఎత్తున రేషన్ బియ్యం దందా కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. గాజువాక, పెదగంట్యాడలలో కొందరు వ్యాపారస్తులు రేషన్ డీలర్లతో కుమ్మక్కై రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ దందాలు చేస్తున్నారు. తగరపువలస, వెంకన్నపాలెం, సబ్బవరం ప్రాంతాలలోని బియ్యం మిల్లులకు రేషన్ బియ్యం అందజేసి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా బుధవారం షీలా నగర్ పోర్ట్ రోడ్ లో నిలిపి ఉంచిన మూడు లారీలు, ఒక కంట్కెనర్ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. షీలా నగర్ పోర్ట్ రోడ్డులో టోల్గేట్ వద్ద పార్కింగ్ లో ఉన్న వాహనాలను ముందస్తు సమాచారంతో సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేశారు. చత్తీస్ గడ్ రాష్ట్రానికి చెందిన మూడు లారీలు, ఒక కంట్కెనర్ మొత్తం నాలుగు వాహనాల్లో సుమారు 367 మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంతో సివిల్ సప్లై అధికారులు దాడులు చేసి వాటిని సీజ్ చేశారు. నాలుగు వాహనాలను గాజువాక పోలీస్ స్టేషన్ కు తరలించారు. గాజువాక సివిల్ సప్లై అధికారి కృష్ణ, సిబ్బంది ఈ దాడులలో పాల్గొన్నారు.

# జిల్లా పార్టీ పరిస్థితిపై జగన్‌కు ధర్మాన నివేదిక

మోహన్ రెడ్డిని శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ కలిశారు. జిల్లాలో పార్టీ స్థితిగతులు, తాజా పరిస్థితులపై, సవాళ్లు-అవకాశాలపై సమగ్ర నివేదికను ఆయన జగన్‌కు సమర్పించారు. పార్టీ కార్యాలయ నిర్వహణ, కార్యక్రమాల వ్యూహాలపై సమగ్ర నివేదికను ఆయన జగన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జగన్ పలు సూచనలు చేశారు. కూటమి ప్రభుత్వం పాలనపై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, దీనిని ప్రజల్లోకి స్పష్టంగా, బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగించాలని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని చెప్పారు. ధర్మాన కృష్ణదాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పార్టీ స్థిరంగా, సంకల్పబద్ధంగా ముందుకు సాగుతోంది. ప్రజల్లో విశ్వాసం, మద్దతు స్పష్టంగా కనిపిస్తోంది. అదే అంశాన్ని అధినేతకు వివరించాం.. ఏడాది లో కూటమిపాలనపై ఎంత పెద్ద ఎత్తున ప్రజా వ్యతిరేకత వస్తున్నదనే విషయాన్ని తెలియ జేశామని తెలిపారు.

# సచివాలయం సర్వేయర్ల మూకుమ్మడి సెలవు



**లక్కవరపుకోట, జూన్ 25, మేజర్ న్యూస్:** మండలంలోని సచివాలయం లో పని చేసే విలేజ్ సర్వేయలు ప్రస్తుతం జరుగుతున్న బదిలీలను ప్రమోషన్స్ ఇచ్చిన తర్వాతే రెసనలైజేషన్ ప్రకారం చేయాలనీ కోరుతూ విలేజ్ సర్వేయర్లు ఎల్ కోట మండల విలేజ్ సర్వేయర్ల నాయకులు పెదిరెడ్ల మదుకుమార్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్ కి సమస్యలు తో కూడిన వినతి పత్రం అందజేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడు తూ సచివాలయం కి సంబందించిన అందరి ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించి ఒక్క విలేజ్ సర్వేయర్ లకు ప్రమోషన్ ఛానల్ ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని డిప్యూటీ సర్వేయర్ పోస్ట్ లు కాలిగా ఉన్నాయని ప్రమోషన్ లు ఇవ్వడం ద్వారా కొన్ని కాళీలు ఏర్పడతాయని అప్పుడు ట్రాన్స్ఫర్ లు ఇస్తే అప్పుడు ట్రాన్స్ఫర్ లు చేయాలనీ వారు ప్రభుత్వానికి విన్నవిస్తున్నట్లు తెలిపారు ఈ సమస్య పరిస్కారం కోసం విజయవాడ ధర్నా చౌక్ లో 25 నుంచి 27 వరకు రాష్ట్ర నాయకులు చేస్తున్న రిలే దీక్ష కి మద్దత్తు గా మూడు రోజులు మూకుమ్మడి సెలవు పెడుతున్నామని మా సమస్య ను పరిష్కరించాలని తహసీల్దార్ కి విన్నపం చేసారు ఈ కార్యక్రమం లో అశోక్ గౌరీ తదితరులు పాల్గొన్నారు

# రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

**బొబ్బిలి, జూన్ 25, మేజర్ న్యూస్:** బొబ్బిలి డివిజన్ పరిధిలో 132/33 కెవి బొబ్బిలి నుండి వచ్చే 33 కేవీ కలవరాయి, బలిజీపేట ఫీడర్స్ ప్రక్కనున్న చెట్టు కొమ్మలు తొలగించుటకు తేదీ 27-06-2025 శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. అందవలన పెంట, జగన్నాధపురం,పిరిడి,కలవరాయి ,పినపెంకి బలిజిపేట, వంతరాం సబ్ స్టేషన్ లు పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది. ఇతర ప్రాంతాల నుండి అవకాశం ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడును. అందుకు విద్యుత్ సరఫరా ఆగిన ప్రాంతాలలో వినియోగదారులు అందరూ సహకరించవలసినదిగా బొబ్బిలి ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ ఆవాల అనంతరావు కోరడమైనది.




## చైన్ స్నాచింగ్ నిందితుడు అరెస్ట్

### జిల్లా డి.ఎస్.పి ఎం. శ్రావణి



**కశింకోట, జూన్ 25, మేజర్‌న్యూస్:** కశింకోట మండలంలోని అచ్చర్ల గ్రామంలో మహిళ నుండి బంగారు తాడును అపహరించిన నిందితుడును బుధవారం అరెస్టు చేసినట్లు అనకాపల్లి డిఎస్పి ఎం శ్రావణి విలేకరుల సమావేశంలో తెలిపారు. డీఎస్పీ శ్రావణి తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని అచ్చర్ల గ్రామంలో ఇంటి ముందు గడ్డి కోస్తున్న మహిళ మెడలో బంగారు తాడును సీలం కార్తీక్ అనే యువకుడు గుర్తించి రాజాంకు దారి ఎటు అని అడిగినట్టు నటించి, కార్తీక్ తెచ్చుకున్న బైక్ను స్టార్ట్ చేసి మహిళను కొట్టి,మెడలో ఉన్న తాడును అపహరించుకొని పరారయ్యాడని తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. సిఐ స్వామి నాయుడు పర్యవేక్షణలో ఎస్సైలు కే .లక్ష్మణరావు, ఎం. మనోజ్ కుమార్, కానిస్టేబుళ్లు గోపి, మహేష్, శ్రీనివాస్, మూర్తిలు సాంకేతిక పరిజ్ఞానం, సీసీ ఫుటేజీల ఆధారంగా బుధవారం మండలంలోని బయ్యవరం వద్ద నిందితుడు శీలం కార్తీకను అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టేనా శీలం కార్తీక్ పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన వాడిగా గుర్తించమన్నారు. ఇతడు బెట్టింగ్లకు బానిసై డబ్బు కోసం దొంగతనాలు ప్రారంభించాడని విచారణలో ఒప్పుకున్నాడని చెప్పారు. దొంగలించిన బంగారు తాడును విశాఖపట్నంలో అమ్మెందుకు నిందితుడు వెళుతుండగా బయ్యవరం వద్ద కశింకోట పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడు శీలం కార్తీక్ వద్ద నుండి ఒక బైకు, పుస్తెలతాడు, ఐఫోన్ను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ శ్రావణి తెలిపారు. ఈ కేసును అతి తక్కువ సమయంలో చేదించిన సిఐ స్వామి నాయుడు, ఎస్సైలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్, పోలీసు సిబ్బందిని డిఎస్పి శ్రావణి అభినందించారు. గ్రామాలలో అనుమానస్పదంగా కొత్తవారు ఎవరు కనిపించిన స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు డిఎస్పి శ్రావణి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు కె. లక్ష్మణరావు, ఎం. మనోజ్ కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జీ.వీ.ఎం.సీ. కమీషనర్



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 25, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జీ వీ ఎం సీ ) కమీషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కేతన్ గార్గ్ బుధవారం ఉదయం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ను తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జి వి ఎం సి కి సంబంధించి కార్యకలాపాలు, జీ.వీ.ఎం.సీ. పరిధిలోగల అనకాపల్లి మున్సిపాలిటీకి సంబందించిన పరిపాలన పరమైన అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు.

# హైడ్రో పవర్ ప్లాంట్ల నిర్మాణంతో ఆదివాసీ హక్కుల ఉల్లంఘన



**దేవరాపల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి) ద్వారా 7,400 మెగావాట్ల సామర్థ్యంతో పంప్ట్ స్టోరేజి పవర్ ప్రాజెక్టులకు 2019 నుండి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఉత్తరాంధ్ర ఏజెన్సీ ప్రాంతాలలో రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీలను, ఇతర పేదలను వారి ఆవాసాల నుంచి వెళ్ళ గొట్టేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. దేవరాపల్లి మండలంలోని చింతలపూడి, వేపాడ మండలంలోని మారిక గ్రామాలను కాలి చేయించే పనిలో అదాని మనుషులు ఉన్నారని దీన్ని ప్రతిఘటించక తప్పదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా పోరుకు సిద్ధమవుతోంది. హైడ్రో పవర్ ప్రాజెక్టులు సామర్థ్యం – దాని కేటాయింపులు..పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు మండలంలో కురుకుట్టి పి.ఎస్.పి (1,200 మెగావాట్లు), పాచిపెంట మండలంలో కర్రివలస పి.ఎస్.పి (1,000 మెగావాట్లు) ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలంలోని పెదకోట పి.ఎస్.పి 2024 ఆగస్టులో దాని సామర్థ్యాన్ని 1,500 మెగావాట్లు నుండి 1,800 మెగావాట్లకి పెంచింది. నవయుగ కంపెనీకి గుజ్జిలి పి.ఎస్.పి (1,500 మెగావాట్లు), చిట్టాంపాడు పి.ఎస్.పి (800 మెగావాట్లు) కేటాయించారు. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు చింతపల్లి, కొయ్యూరు మండలాల్లోని యర్రవరం పి.ఎస్.పి (1,200 మెగావాట్లు) వేపాడ మండలం మారిక, దేవరాపల్లి మండలం చింతలపూడి పంచాయతీ శారదానదిపైన కేటాయించారు. 1/70 చట్టాన్ని, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో వర్తించే వివిధ రాజ్యాంగ నిబంధనలను బహిరంగంగా ధిక్కరిస్తూ ఈ ప్రాజెక్టులకు అనుమతించిన తీరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని గిరిజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీల షెడ్యూల్డ్ ప్రాంతాలకు పొడిగింపు నియమాలు (పెసా), అటవీ హక్కుల చట్టం (ఎఫ్.ఆర్.ఏ) ఉన్నాయి. అటవీ భూమిని లేదా అటవీ నివాసుల హక్కులను ప్రభావితం చేసే ఏదైనా ప్రాజెక్ట్ ప్రారంభం నుండే గ్రామసభలో పాల్గొనాలని ఎఫ్.ఆర్.ఏ నిర్దేశిస్తుంది. అంతేకాకుండా, ఎఫ్.ఆర్.ఏ లోని సెక్షన్ 4(డి) కమ్యూనిటీ అటవీ వనరులను నియంత్రించడానికి, వన్యప్రాణులు–జీవవైవిధ్య రక్షణకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడానికి గ్రామసభ అధికారాన్ని బలోపేతం చేస్తుంది. ఆదివాసీ తెగలు, కంపెనీలైన వాటాదారులు ఈ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నిర్దేశిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియను దాటవేశారు. ఈ పి.ఎస్.పి లకు సంబంధించి, ఎటువంటి సమాచారం అందించబడలేదు. ఎటువంటి చర్చ జరగలేదు. పారదర్శకత లేదు. ఈ ప్రాంతాల్లోని ఆదివాసీలకు ఉద్దేశపూర్వకంగా దీన్ని గోప్యంగా ఉంచారు. ఆదివాసీ తెగల నుండి సంప్రదింపులు, సమ్మతి లేకపోక పోయిన, షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమిని లీజుకు ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ భూ బదిలీ నియంత్రణ (ఎల్.టి.ఆర్) చట్టం ద్వారా నిషేధం. షెడ్యూల్డ్ ప్రాంతాలలో ప్రైవేట్ సంస్థలు ప్రాజెక్టులను చేపట్ట లేవని సుప్రీంకోర్టు 1997 సమతా కేసులో పేర్కొంది. అంతే కాకుండా, ఇది చట్టబద్ధమైన అవసరం అయినప్పటికీ, గిరిజన సలహా మండలి (టి.ఎ.సి)లో ఈ ప్రాజెక్టులపై చర్చ, ముందస్తు సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పటికీ టి.ఎ.సి ని నియమించలేదు. ఈ ఏడు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వల్ల కలిగే భారీ స్థానభ్రంశం గురించి, ఆదివాసీ తెగ వర్గాల జీవనోపాధిని కోల్పోయే అవకాశం గురించి ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తుంది. అటవీ, వ్యవసాయ భూమి సేకరణ. యర్రవరం ప్రాజెక్టుకు అత్యధికంగా 735.63 ఎకరాలు, తరువాత గుజ్జిలి 673.13 ఎకరాలు, పెదకోట 499.44 ఎకరాలు, కురుకుట్టి 422.99 ఎకరాలు, కర్రివలస 377.99, చిట్టంపాడు 500 ఎకరాలు మారిక, చింతలపూడి 650ఎకారాలు అవసరం. మొత్తం ఉద్దేశించిన భూ సేకరణకు ప్రభుత్వ ప్రణాళిక సిద్ధం చేసింది. కానీ వాస్తవానికి సుమారు పది వేల ఎకరాల అటవీ, వ్యవసాయ భూమికి నష్టం జరిగే అవకాశం ఉందని ఆదివాసీ తెగలు అందోళన చేస్తున్నాయి. భూసేకరణ సమస్యకు మించి, స్థానిక నీటి వనరులపై ప్రాజెక్టులు ఆధారపడటం వలన నీటి భద్రత గురించి, ఈ వనరులపై ఆధారపడిన ఆదివాసీ తెగలు, దిగువ కొనాం, రైవాడ లాంటి బారి ప్రాజెక్టు క్రిందన ఉన్న వేలాది ఎకారాలు ఆయకట్టు రైతులపై దాని సామాజిక ప్రభావం గురించి తీవ్రమైన ఆందోళనలు తలెత్తాయి. దీనిపై రైవాడ ఆయకట్టు రైతులు గిరిజన పోరాటం చేయడం అవసరం దీనికి అన్ని తరగతులు ప్రజలు సిద్ధం అయ్యి అదాని సంస్థను తరిమి కొట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని గిరిజన, వ్యవసాయ కార్మిక సంఘాలు భావిస్తున్నారు.ఇంకా ఆందోళన కరమైన విషయం ఏమిటంటే, ఈ ప్రాజెక్టులలో ఆదివాసీలు తమ జీవనోపాధి కోసం నిర్మించుకున్న గృహాలు, వ్యవసాయం భూములు విధ్వంసం అవ్వక తప్పదు. దీంతోపాటు జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుంది. అందుకనే గిరిజనులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న పిలుపునిచ్చారు.

## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి



**దేవరాపల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి–1, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్. ఉమ సూచించారు. ఈ మేరకు ప్రతీ ఏటా జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరాపల్లి సచివాలయం–2 మహిళా పోలీస్ ఎస్ కె మీరాభి సమక్షంలో బుధవారం అవగాహన ర్యాలీ జరిగింది. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై ర్యాలీలో ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సంరక్షణ కార్యదర్శి మీరాభి మాట్లాడుతూ డ్రగ్సకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ వాడకంతో శారీరక, మానసిక అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. రాములమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రి.క.నెం. 2024-ULC-NOC-3637 తహశీల్దార్ వారి కార్యాలయం,
తేది. 27-05-2025 గాజువాక, విశాఖపట్నం

**పత్రికా ప్రకటన**

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి గాంధీపురం-1, డోర్‌నెం. 47-2-10 కాపురస్తులు ముత్తంగి బుచ్చిరామయ్య గారి కుమారుడు ముత్తంగి కుమార వెంకట యతిరాజ, విశాఖపట్నం నందు ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణం (గజములలో) |
|---|---|---|
| తుంగ్లాం (గాజువాక మండలం) | 71-2D2B | 425 చ. గజాలు |

హద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.192, దక్షిణం : రోడ్
తూర్పు : ప్లాట్ నెం.206, పడమర : ప్లాట్ నెం.204

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' (NOC) మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన వెలువడిన 15 దినములలోగా శ్రీజాయింట్ కలక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలక్టర్ కార్యాలయం, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహశీల్దార్ గాజువాక వారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

విశాఖపట్నం
తేది. 26-06-2025

– తహశీల్దార్
గాజువాక మండలం, విశాఖపట్నం

## విత్తన శుద్ధితో అధిక దిగుబడి - క్వాలిటీ బీజామృతంతో పంటల పరిరక్షణ



బాడంగి , జూన్ 25, మేజర్ న్యూస్: విత్తన శుద్ధి విధానం ప్రస్తుతం రైతాంగంలో విశేష స్పందనను పొందుతోంది. "క్వాలిటీ బీజామృతం" అనే పద్ధతిలో విత్తనశుద్ధి చేయడం వల్ల తెగుళ్లు, పురుగుల దెబ్బలు తగ్గుతూ, ఆరోగ్యవంతమైన మొలకలు ఉత్పన్నమవుతున్నాయని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ అన్నారు బుధవారం ఆయన ఆధ్వర్యంలో బాడంగి గ్రామంలో విత్తన శుద్ధి మరియు క్వాలిటీ బీజామృతం పై రైతులకు అవగాహన కల్పించారుఈ విధానం ద్వారా మొలకల జీవనశక్తి పెరుగుతుండటమే కాకుండా, పంట దిగుబడిలోనూ గణనీయమైన వృద్ధి కనిపిస్తోందని. రైతులు ఈ ప్రక్రియను అవలంబించడం వల్ల రసాయనాలపై ఆధారపడకుండానే పంటను స్వచ్ఛంగా సాగు చేయవచ్చు అని తెలిపారు దీని పై రైతులకు "క్వాలిటీ బీజామృతం" తయారీ, వినియోగ పద్ధతులపై అవగాహన కల్పించారురైతుల ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలు లేకుండా, తక్కువ ఖర్చుతో మంచి దిగుబడి సాధించడమే ఈ పద్ధతిలో ప్రధాన లక్ష్యం. విత్తనశుద్ధి వల్ల మాత్రమే కాక, మట్టిలో ఉన్న సూక్ష్మజీవుల జీవనాన్ని కాపాడటంలోనూ ఇది కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు రైతులు ఈ ప్రక్రియను అమలు చేస్తే, పర్యావరణ హితమైన వ్యవసాయ వ్యవస్థను నిర్మించడమే కాక, శాశ్వతంగా అధిక దిగుబడులు పొందగలుగుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఐ సి ఆర్ పి టి రామలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నెల్లిమర్ల, జూన్ 25, మేజర్ న్యూస్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డివిల్ పీఓ శిరీష రాణి సూచించారు. నెల్లిమర్ల మండలంలోని కొండగంరంపాంలో బుధవారం ఆమె ఇంటింటి చెత్తసేకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్రామంలో నిత్యం పారిశుధ్య పనులు నిర్వహించాలని చెప్పారు. తడిపొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని చెప్పారు. వర్షాకాలంలో దృష్ట్యా తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. గ్రామంలోని ఎస్ డబ్ల్యూ పిసిని వారం రోజుల్లో వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి పతివాడ అప్పన్న, డిపిఆర్ సి కోఆర్డినేటర్ బి సుదర్శన్ పట్నాయక్, ఈఓపీఆర్ డి శంకర్ జగన్నాథం, డిపిఆర్ ఇ సిఓ రహీమ్, కార్యదర్శి లెంక తౌడు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి సుప్రజ పాల్గొన్నారు.

## క్లస్టర్ విధానంతో సచివాలయ సర్వేయర్లకు తీవ్రనష్టం



నెల్లిమర్ల, జూన్ 25, మేజర్ న్యూస్: క్లస్టర్ విధానంతో సర్వేయర్ల తీవ్రంగా నష్టపోతున్నామని నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ శ్రీకాంత్ కి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ క్లస్టర్ విధానం వల్ల రాష్ట్రంలో 4722 మంది సర్వేయర్లు మిగులు సిబ్బందిగా ఉండే అవకాశం ఉందని దీనిపై ప్రభుత్వం సమగ్ర నివేదిక అందించాలని కోరారు. అర్హత కలిగిన వారందరికీ పదోన్నతిలో మార్పులు వచ్చేవిధంగా సర్వీస్ రూల్స్ లో తగిన మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని జిల్లాలో సీనియారిటీ లిస్టులను వెంటనే పబ్లిష్ చేయాలని కోరారు. జీఓ నెంబరు 161 ప్రకారం గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 2గా మార్చినందుకు పే స్కేల్ లో తగిన మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. బదిలీ ప్రక్రియలో ఉద్యోగులకు సొంత మండలాల్లో విధులు నిర్వహించడానికి అవకాశం కల్పించాలని కోరారు. రేషనలైజేషన్ వల్ల ఏర్పడిన మిగులు సిబ్బందిని ప్రభుత్వం ఏవిధంగా వినియోగించుకుంటుందో స్పష్టత ఇవ్వాలని కోరారు.




## కొత్తవలస కేజీబీవీ పాఠశాలలో భారీ అగ్ని ప్రమాదం

### ఖాళీ బూడిదైన 280 కొత్త బెడ్స్... విద్యార్థుల 71 ట్రంక్ బాక్సులు





కొత్తవలస, జూన్ 25, మేజర్ న్యూస్: మండలంలోని అడ్డూరు వాని పాలెం వద్దగల కస్తూరిబాయ్ గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కరెంట్ షాట్ సర్క్యూట్ గా భావిస్తున్నట్టు ప్రిన్సిపల్ విజయ కుమారి తెలిపారు. ప్రమాదం గురించి తెలుసుకున్న విజయనగరం సర్వ శిక్ష అభియాన్ పీవో ఏ రామారావు పాఠశాల చేరుకుని ప్రమాదం ఎలా జరిగిందని విషయంపై ఆరా తీశారు.ప్రిన్సిపల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి బుధవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో విద్యార్థులు తమ సొంత అవసరాలు నిమిత్తం లేచి వెళ్ళగా అప్పటికే ఆ రూము నుండి పొగలు రావడం గమనించిన విద్యార్థులు వాచ్ మెన్ కు . డ్యూటీలో ఉన్న అధ్యాపకులకు తెలియగా వెంటనే వారు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు దీంతో సకాలంలో ఫైర్ సిబ్బంది వచ్చి ఈ మంటలను అదుపు చేశారు ఇలా ఉండగా విశాఖపట్నం రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో ఈ మధ్యకాలంలోనే హాస్టల్ విద్యార్థులకు280 పరుపులను వితరణ చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో పరుపులు అన్ని పూర్తిగా అగ్నికి హాహుతి అయ్యాయి. ఈ ప్రమాదం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి. టిడిపినాయకులతో కలిసి వెళ్లి అక్కడ జరిగిన ప్రమాదం గురించి అడిగి తెలుసుకొని విద్యార్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అదేవిధంగా అగ్నిప్రమాదం గురించి తెలుసుకున్న, కొత్తవలస మేజర్ పంచాయతీసర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి. మాజీ ఎంపీపీ గొరపల్లి శివ. పెనగంటి చెల్లయ్యతో కలిసి ప్రమాదం జరిగిన పాఠశాలకు వెళ్లి సందర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగిందని విషయంపై అక్కడ ఉన్న ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఏమీ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సర్పంచ్ ఆదేశాలతో పంచాయతీ సిబ్బంది హుటాహుటిన చేరుకుని కాలి బూడిదైన బెడ్లను సామాగ్రిని తొలగించి పాఠశాలను శుభ్రం చేశారు.

## చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి




పూసపాటిరేగ, జూన్ 25, మేజర్ న్యూస్: పూసపాటిరేగ జాతీయ రహదారి కూడలి సమీపంలో ఉన్న రహదారులు చెరువులను తలపించే విధంగా జలమయంగా మారాయి. దీనితో రహదారి జంక్షన్ వద్ద వేచి ఉండే ప్రయాణికులకు అసౌకర్యంగా మారడంతో పలు ఇబ్బందులు పడుతున్నారు. పూసపాటిరేగ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్లు రహదారుల విస్తరణ సమయంలో పనులు జరగకపోవడంతో ఇరువైపులా ఉన్న రహదారులు గోతులమయంగా మారి ప్రయాణికులను, వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. స్థానిక జంక్షన్ వద్ద బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికు లతోపాటు విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులు నిలిచినందుకు నిలువునా నీడ లేకపోవడంతో పాటు సర్వీస్ రహదారులు పక్కన రహదారుల మీదే వరద నీరు నిల్వల్లో ఉండడంతో క్రియానికులు నానా అవస్థలు పడుతున్నారు. స్థానిక జాతీయ రహదారి కూడలి వద్ద జాతీయ రహదారుల అథారిటీ సంస్థ గతంలో చిన్నపాటి మరమ్మత్తులు చేసినప్పటికీ తాజాగా కురుస్తున్న వర్షాలకు సర్వీస్ రహదారులు గుంతల మయంగా మారి చెరువులను తలపించే విధంగా ఉండడంతో పాటు సర్వీస్ రహదారులపై వాహనాలు కదలలేని పరిస్థితి ఏర్పడడమే కాకుండా ప్రమాదాలకు నిలింగ మారింది. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు కూడా సర్వీస్ రహదారులు పక్కన నిలుచుకునేందుకు వరద నీరు వలన ఇబ్బందికరంగా మారడంతో అధికారులు ఇప్పటికైనా స్పందించి సర్వీసు రహదారులకు మరమ్మత్తులను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నెల్లిమర్ల సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ నియామకం




నెల్లిమర్ల, జూన్ 25, మేజర్ న్యూస్: నెల్లిమర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం(సి హెచ్ సి) నూతన అభివృద్ధి కమిటీ ఏర్పాటైంది. కమిటీ చైర్ పర్సన్ గా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, సభ్యులుగా దుర్గాసి శేఖర్, మజ్జి రాంబాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అలాగే ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, నగర పంచాయతీ కమిషనర్ తారక్ నాథ్, ఎంపీడీఓ రామకృష్ణ రాజు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆల్తి విజయశాంతి మెంబర్లుగా ఉంటారు. ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ గీతా భవాని మెంబరుగా, కమిటీ కన్వీనరుగా కొనసాగుతారు. ఈ నెల 26న ఆస్పత్రిలో కమిటీ మొట్టమొదటి సమావేశం జరగనుందని సంబంధిత అధికారులు తెలిపారు.

## లేబరు కోర్టు ఆదేశాల మేరకు గ్యాట్యూటీ చెల్లింపులు చేయాలి



నెల్లిమర్ల, జూన్ 25, మేజర్ న్యూస్: లేబరు కోర్టు ఆదేశాల మేరకు నెల్లిమర్ల జ్యూట్ మిల్ రిటైర్డు కార్మికులకు గ్యాట్యూటీ చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ కోరారు. బిజెపి మండల అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ తో కలిసి బుధవారం తహశీల్దార్ శ్రీకాంత్ కి వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఎదాదిన్నర కిందట 12 మంది రిటైర్డు నెల్లిమర్ల జూట్ మిల్ కార్మికులకు గ్యాట్యూటీ చెల్లింపులు చేయాలని లేబరు కోర్టు ఆదేశించినా యాజమాన్యం చెల్లింపులు చేయలేదన్నారు. గ్యాట్యూటీ చెల్లింపులు చేయని యాజమాన్యంపై మండల మేజిస్ట్రేట్ గా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్యాట్యూటీ చెల్లింపులు చేయకుంటే బాధిత కార్మికులతో తహశీల్దార్ కార్యాలయం ఎదుట టెంట్ ఏర్పాటు చేసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. దీనిపై తహశీల్దార్ మాట్లాడుతూ 10 రోజుల్లో కార్మికులకు గ్యాట్యూటీ చెల్లింపు సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లి బాబు, నాయకులు సురాల సూర్యనారాయణ పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం

## – ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జూన్ 25, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తెస్తే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. విశాఖ ఏ కాలనీ పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. శ్రీకాకుళం, గార , పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారు.

# కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు మౌలికవసతులు

## అడ్డంగిలో జన్ జాతీయ గౌరవ వర్ష్ ఉత్సవాలు




**కొత్తూరు, జూన్ 25, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం అడ్డంగి పంచాయితీ కేంద్రంలో దర్తి ఆబ జన్ బగిదరి అభియాన్ లో భాగంగా జన్ జాతీయ గౌరవ్ వర్ష్ వేడుకలు మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధి కి మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.మండలంలో కేంద్రప్రభుత్వం నిర్వహిస్తున్న జుగా సర్వే క్రింద అడ్డంగి, గొట్టిపల్లి, అల్తీ పంచాయితీ లు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం 25 శాఖల సమ్మేళనం తో ఈ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులకు అవసరమైన మౌలిక వసతులు కోసం జుగా సర్వే లో నమోదు చేసుకోవాలని ఆయన ఈ సందర్బంగా తెలియ జేశారు. భవిష్యత్ లో ప్రకృతి వ్యవసాయం, ఉద్యానవనాలు అభివృద్ధి ,కోసం ప్రాధాన్యత కల్పించినట్లు వెల్లడించారు. రసాయన ఎరువులు లేకుండా పూర్వపు పద్దతిలో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. రహదారులు, విద్య వైద్యం తదితర మౌలిక వసతులు కల్పన కోసం సర్వే లో తెలియ జేయాలని అన్నారు. ఆర్థికల్చర్, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. కార్యక్రమంలో తులసీ వర ప్రసాదరావు తో సహా యంపిడిఓ వి నీరజ , వెలుగు స్వచ్చంద సేవాసంస్థ డైరక్టర్ బి సంజీవరావు, మండల బిసి సెల్ అధ్యక్షులు కోయిలాపు సంజీవరావు ,అడ్డంగి సర్పంచ్ సవర మల్లేసు, గొట్టిపల్లి సర్పంచ్ ప్రతినిధి రామకృష్ణ , ఇరపాడు గూడ సర్పంచ్ ఫాల్గుణరావు, వివిధ శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆమదాలవలస, జూన్ 25, మేజర్‌న్యూస్:** రాగోలు సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు నిర్వహిస్తున్న కారణంగా ఆమదాలవలస మండలం పరిధిలో కొన్ని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగు తుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తుల నిర్వహణ వలన కొత్త రోడ్, తోటాడ, అక్కివరం, వంజంగి, దూసి తదితర గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అన్నారు.

# నరసింహ స్వామి దేవాలయానికి వంటపాత్రలు వితరణ



**కొత్తూరు, జూన్ 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కొత్తూరు కు సమీపంలో ఇప్పుడే అభివృద్ధి చెందుతున్న శ్రీ నరసింహ స్వామి దేవాలయానికి కర్లెమ్మ పంచాయితీ నేతాజీ నగర్ కాలనీ కి చెందిన ఆశపు ముకుందరావు దంపతులు వంటపాత్రలు వితరణ చేశారు. ప్రతీ శనివారం నిత్య దూప దీప కార్యక్రమాలు అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం , ఆలయ కమిటీ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి అవసరమైన వంట పాత్రలు, ముకుందరావు మనుమరాలు పర్ణిక పుట్టిన రోజు సందర్బంగా ముకుంద రావు దంపతులు వంటపాత్రలు ఆలయ నిర్వాహకుడు , దేశం నేత గోగుల ప్రసాద నాయుడు కు అంద జేశారు. ముకుందరావు తల్లి దండ్రులను ప్రసాద నాయుడు సాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు శెట్టి భానోజీరావు పాల్గొన్నారు.

# విత్తన శుద్ధితో తెగుళ్లు నివారణ




**ఆమదాలవలస, జూన్ 25, మేజర్‌న్యూస్:** విత్తన శుద్ధితో తెగుళ్లను నివారించుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తెలిపారు. ఆమదాలవలస మండలం కలివరం గ్రామపంచాయతీలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన శుద్ధి పై అవగాహన కల్పించారు. కిలో విత్తనానికి 8 గ్రాములు సూడోమోనస్ కలిపి పంట పొలాల్లో నాట్లు వేసుకోవడం వలన అగ్గి తెగులు , ఎండుతెగులు , పాము పొడ తెగులు నివారించుకోవచ్చునని తెలియజేశారు. విత్తనం ద్వారా సంక్రమించే తెగుళ్లను సులువుగా అరికట్టుకోవచ్చునన్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులు పంట పొలాలకు అధిక మొత్తంలో ఎరువులను వేయరాదని, సిఫార్సు మేరకు ఎరువులను వాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి తమ్మినేని రాము, వ్యవసాయ సహాయకులు బొడ్డేపల్లి భానుజీరావు, రైతులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని

# భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు







**కోటబొమ్మాళి, జూన్ 25, మేజర్‌న్యూస్:** బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాధంలో జాతీయ రహదారి తర్లిపేట జంక్షన్ వద్ద మండలం తర్లిపేటకు చెందిన బుడత రత్నాలమ్మ (36) మృతిచెందగా ఆమె భర్త బుడత లోకనాధం తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతురాలు రత్నాలమ్మ, తన భర్త లోకనాధంతో కలిసి ట్రాలిరిక్షా పై వారు పండించిన సారికంద (కూరగాయలు) శ్రీపురం కూరగాయల మార్కెట్‌కువిక్రయించే వెలుతుండగా అదే రహదారిలో టెక్కలి నుంచి శ్రీకాకుళం వెలుతున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఈ ప్రమాధం జరిగింది. ఈ ప్రమాధంలో రత్నాలమ్మ, లోకనాధంలు తీవ్రంగా గాయపడడంతో వీరికి 108 వాహన సహాయంతో టెక్కలి జిల్లా అసుపత్రికి తరలించిగా రత్నాలమ్మ చికిత్స పొందుతు అక్కడ మృతి చెందగా, లోకనాధంకు మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ అసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై వి. సత్యన్నారాయణ తెలిపారు. కాగా వీరికి 10వ తరగతి చదువుతున్న చిన్నారి, 7వ తరగతి చదువుతున్న గౌతంలు ఉన్నారు.

# మహిళలకు ఆపదలో అండగా శక్తి యాప్




**శ్రీకాకుళం, జూన్ 25, మేజర్‌న్యూస్:** ఆపద వేళలో శక్తి యాప్ తోనే మహిళలు, విద్యార్థులకు భద్రత,రక్షణ లభిస్తుందు అని ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు ఫోన్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి టీమ్ సభ్యులు శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత ఆవశ్యకత గురించి పాఠశాల, కలశాల,పబ్లిక్ ప్రదేశాలలో మహిళలకు,విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శక్తి బృందాల సిబ్బంది పాఠశాలలు,కలశాలలు, రైల్వేస్టేషన్లో,బస్టాండ్, ఇతర పబ్లిక్ ప్రదేశాలు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు, విద్యార్థులకు శక్తి యాప్ యొక్క ప్రాదమిక వివరాలు,ఆవశ్యకత ప్రాధాన్యత ప్రయోజనాలు ఉపయోగాలు గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ప్రతి ఒక్క మహిళ మీ యొక్క ఫోన్లో శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకొని ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా పోలీస్ వారు తక్షణ సహాయం పొందాలని సూచించారు.డయల్ 112, %వాూా% బటన్ ఆపద సమయంలో ఉపయోగించుకోవాచ్చు అని, శక్తి యాప్ ద్వార లభిస్తున్న సేవలు,పోలీసు వారిని సంప్రదించ వలసిన వివరాలు ఉంటాయని క్షుణ్ణంగా తెలిపారు.

# విపత్తులను ఎదుర్కొనేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి...

**- జిల్లా అధికారులతో సమావేశమైన జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రతినిధులు - ముందుగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తో భేటీ, అంతర్ జిల్లాల సహకారం, ఇతర అంశాలపై చర్చ**



**విశాఖపట్టణం, జూన్ 25, మేజర్‌న్యూస్:** ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, భవిష్యత్తు అవసరాలను, ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పాత వాటిని నవీకరించాలని జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్.డి.ఎం.ఎ.) ప్రతినిధులు నావల్ ప్రకాశ్, అభిషేక్ బిశ్వాస్, అభినవ్ వాలియా పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితుల అధ్యయనం కొరకు, అధికారులతో సంప్రదింపులు చేసేందుకు బుధవారం జిల్లాకు విచ్చేసిన వారు ముందుగా జిల్లా కలెక్టర్ ను తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా సమగ్ర ప్రణాళికలు, విపత్తుల నిర్వహణలో అంతర్ జిల్లాల సహకారం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విపత్తుల నిర్వహణలో జపాన్ అనుసరించిన సాండియా ఫ్రేమ్ వర్క్, ప్రధానమంత్రి రూపొందించిన పది సూత్రాల అజెండా, డిజాస్టర్ రిస్క్ మేనేజ్మెంట్ లో అనుసరించాల్సిన విధానాలపై సమీక్షించారు. ఈ క్రమంలో ఎన్.డి.ఎం.ఎ. రూపొందించిన పీపీటీని ప్రజెంట్ చేశారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ రూపొందించిన నిబంధనలను సూక్ష్మంగా వివరించారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాశ్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా ప్రణాళికలను ఆధునికీకరించాలని సూచించారు. విపత్తుల నిర్వహణలో సాచేత్ యాప్, ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ వ్యవస్థలను వినియోగించుకోవాలని చెప్పారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అంతర్ జిల్లాలు పరస్పర సహకరించుకోవాలని హితవు పలికారు. ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్టీఆర్ఎఫ్, క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను సందర్శించాలని, భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళికలు తయారు చేసుకోవాలని పేర్కొన్నారుస. ప్రకృతి విపత్తులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, విరివిగా మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు. వినూత్న రీతిలో మాస్ క్యాంపెయిన్ కార్యక్రమాలను చేపట్టాలని, ప్రధాన మంత్రి రూపొందించిన పది సూత్రాలపై అవగాహన కల్పించాలని, వాటిని ప్రతి కార్యాలయం నోటీస్ బోర్డులో ఉంచాలన్నారు. అలాగే ప్రతి కార్యాలయం వద్ద ప్రాథమిక ఎమెర్జెన్సీ కిట్ ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సాచేత్ యాప్ ను వినియోగించటం ద్వారా ప్రమాద హెచ్చరికలను మెసేజ్ల రూపంలో పొందవచ్చన్నారు. పరిశ్రమలు, కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే సమయంలో అన్ని రకాల నిబంధనలు పాటించాలని, లేనట్లయితే భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో ఉండే ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్డీఆర్ఎఫ్ బెటాలియన్ల సంఖ్యను పెంచుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. దేశంలోనే మొదటగా జాతీయ సైక్లోన్ మిటిగేషన్ కేంద్రాన్ని ఒడిశా, ఆంధ్రప్రదేశ్ లలో నెలకొల్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విశాఖ లాంటి ప్రాంతంలో అన్ని రకాల విపత్తులు సంభవించడానికి ఆస్కారం ఉందికావున, అన్ని రకాలుగా ప్రణాళికులు రూపొందించుకొని సన్నద్ధంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఎస్.డి.ఎం.ఎ. ప్రతినిధి సీహెచ్ పీటర్, డీపీఎం రాము, సివిల్ డిఫెన్స్ అధికారి మధుసూదన్ రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గాదిరాజు ప్యాలస్‌లో కనెక్ట్ ఏపీ ఎక్స్పోటెక్ సెమినార్




**విశాఖపట్టణం, జూన్ 25, మేజర్‌న్యూస్:** ఎక్స్పో నిర్వాహకులు బండారు కృష్ణమూర్తి విశాఖలో మూడు రోజుపాటు నిర్వహిస్తున్న కనెక్ట్ ఏపీ ఎక్స్పో టెక్ 4 వ సెమినార్ కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ ప్రొవైడర్స్,డిజిటర్ మార్కెటింగ్ ప్రతినిధులు, డిజిటల్ సాంకేతిక రంగ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సెమినార్ నిర్వాహకులు బండారు కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పాల్గొని కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఈ నెల 27,28,29 తేదిలలో లాసన్స్ బే కాలనీ గాదిరాజు ప్యాలస్ లో కనెక్ట్ ఏపీ పేరిట టెక్ ఎక్స్పో ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ ఎక్స్పో లో ఇంటర్నెట్ ప్రొవైడర్స్, కేబుల్ టీవీ ఆపరేటర్స్, డిజిటల్ మార్కెటింగ్ ప్రతినిధులకు సంభందించిన అత్యాధునిక టెక్నాలజీ తో రూపొందిన అన్ని రకాల డ్రోన్స్, సీసీ టీవీస్, స్పిసింగ్ మిషన్స్ ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఎక్స్పో గత 4 సంవత్సరాలు గా తాము కొనసాగిస్తున్నమన్నారు. మారుతున్నా టెక్నాలజీ కి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఇది ఒక ప్రముఖ్యత గల వేదికగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రపంచదేశాలలో మారుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ కి సమందించిన ప్రతీ ఒక్క పరికరం వినియోగదారులకు ఈ ఎక్స్పో లో దొరికే విధంగా అన్ని ప్రముఖ కంపినిల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వాహిస్తున్న ఈ ఎక్స్పో ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో కేబుల్ ఆపరేటర్లు సుభద్రరాజు,గుంటూరు ప్రసాద్, చింతాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితోనే అద్భుత విజయం సాధించగలిగాం

**యోగాంధ్ర అభినందన సభలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, జూన్ 25, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గదర్శకంలో రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం సమష్టి కృషి , ప్రజా ప్రతినిధుల సహకారంతోనే యోగాంధ్ర కార్యక్రమంలో విజయం సాధించగలిగామని, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఉడా చిల్డ్రన్ ఏరీనాలో నిర్వహించిన అభినందన సభలో కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమ నిర్వహణలో కీలకపాత్ర పోషించిన అన్ని విభాగాల అధికారులు అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. వారి సేవలను కొనియాడారు. పోలీస్, రెవెన్యూ యంత్రాంగాలు ప్రశంసనీయ పాత్ర పోషించాయని కొనియాడారు. ప్రతి ఒక్కరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జేసీ రాముడికి లక్ష్మణుడిలా అండగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు సంపూర్ణ సహకారం అందిస్తూ కృషి చేసారని చెప్పారు. అనంతరం కలెక్టర్ ను జిల్లా అధికారులు దుశ్శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. అభినందన సభలో డీసీపీ అజిత, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, ఏడిసిపీ పాటిల్, డీఆర్వో భవానీ శంకర్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 13వ వార్డులో ఫ్లెక్సీల గొడవ

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దద్దిమికోటి ఫిర్యాదు**



**ఆరిలోవ, జూన్ 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, వార్డు 13 రామకృష్ణాపురం గ్రామ దేవత శ్రీ పైడిమాంబ అమ్మవారి ముగింపు ఉత్సవం లో భాగంగా కూటమి నాయకుల ఫ్లెక్సీలు అమ్మవారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. అంతేకాకుండా రోడ్డు పక్కన ఉన్న రాజ్యాంగం నిర్మిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిగా మూసివేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం దారుణమని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దధిమి కోటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. గుడి ప్రాంగణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడంలో మాకు ఎటువంటి అభ్యంతరం లేదని మాల మహానాడు అధ్యక్షుడు దద్దిమి కోటేశ్వరరావు అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూటమి నాయకుల ఫ్లెక్సీలతో కప్పివేసి, ఈ ఫ్లెక్సీలకు ఆయన విగ్రహాన్ని సపోర్ట్ గా పెట్టుకొని ఐరన్ తీగలతో కట్టడం చాలా దారుణమని ఆరోపించారు. ఈ విషయంపై మాల మహానాడు మాజీ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కారం శివాజీ దృష్టి కి కూడా తీసుకెళ్లే ప్రక్రియ చేపడతామని అన్నారు. సంబంధిత అధికారులు కొందరిపై వీరిపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని కోరారు.

# అపోలో క్యాన్సర్ రోగుల కోసం ' కెన్ విన్ ' గ్రూప్ ప్రారంభం




**ఆరిలోవ, జూన్ 25, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ వ్యాధిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, రోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి అపోలో ఆసుపత్రి యాజమాన్యం' కెన్ విన్' పేరుతో ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈనెల క్యాన్సర్ విజేతల మాస ఉత్సవాన్ని పురస్కరించుకొని " చిరునవ్వుతో క్యాన్సర్ జయించాలి" అనే లక్ష్యంతో ' కెన్ విన్ 'గ్రూప్ బుధవారం ఆరిలోవ క్యాన్సర్ ఆస్పత్రి ప్రారంభించింది. ఈ కారణంగా అపోలో క్యాన్సర్ వైద్య బృందం, క్యాన్సర్ వ్యాధిని జయించిన విజేతలతో కెన్ విన్ అనే వాట్సప్ గ్రూపును ప్రారంభించిందన్నాని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నుండి బయటపడిన వారు కూడా ఈ గ్రూపు ఉచితంగా చేరి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు అన్నారు. ఈ గ్రూపులో చేరాలనుకునేవారు క్యూఆర్ కోడ్ స్కానర్ ద్వారా,నేరుగా ఆసుపత్రిని గాని, లేదా 0891-2727272,0891-2867777 ఫోన్ కి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపోలో క్యాన్సర్ ఆస్పత్రి ఆన్కాలజీ వైద్యులు డాక్టర్. రాకేష్ రెడ్డి, డాక్టర్ వి ప్రదీప్, డాక్టర్. సుమన్ దాస్, యూనిట్ హెడ్ డాక్టర్ బ్రహ్మాజీ నాయుడు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్
# విస్తృత పర్యటన





**విశాఖపట్నం, జూన్ 25, మేజర్ న్యూస్:** విశాఖ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 3వ జోన్ 21వ వార్డు చిన్న వాల్తేరు లోని మసీదు వీధి, విజయనగర్ కాలనీ, నేతాజీ నగర్, కొయ్య వీధి, చిన్న వాల్తేర్ అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత కాలువలోని వ్యర్థాల తొలగింపు మొదలైనవి ప్రతిరోజు విధిగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 21వ వార్డులో పలుచోట్ల కాలువలలో పారుతున్న మురుగునీటిని పరిశీలించి నిత్యం కాలువలు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులోని ఉన్న పుష్కార్ట్లను పరిశీలించి వాటిని అన్నిచోట్ల వినియోగించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్ ను ఆదేశించారు. కొయ్య వీధిలోని ప్రధాన కాలువలోని జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించి వర్షాకాలంలో గెడ్డలు పొంగిపొరలకుండా కాలువలోని వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు పూడిక తీత పనులు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. మసీద్ వీధిలోని కాలువలు, రోడ్లు పై భవన నిర్మాణ వ్యర్థాలను గమనించి వాటిని యుద్ధ ప్రాతిపదికపై తొలగించి వాటి ఫోటోలను అప్లోడ్ చేయాలని ప్లానింగ్ కార్యదర్శిని ఆదేశించారు. కొత్తగా భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణదారులు వారి భవనాలు పూర్తి అయ్యేవరకు ఆయా భవన నిర్మాణాలను పూర్తిగా కప్పి ఉంచాలని, అలాగే భవన నిర్మాణ సామాగ్రిని రోడ్లపై వేయకుండా భవనాల కాంపౌండ్ వాల్ లోపల వేసేలా చర్యలు చేపట్టాలని జోనర్ కమిషనర్ ను ఆదేశించారు. వీధులలో తాగునీరు సమస్య పైన వీధి దీపాల నిర్వహణ పైన స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో సోలార్ వీధిలైట్ల తో సహా మొత్తం 331 వీధిలైట్లు ఉన్నాయని వాటిలో 16 వీధిలైట్లు వెలగడం లేదని వార్డు ఇమ్యూనిటీ కార్యదర్శి కమిషనర్ కి వివరించగా అన్ని వీధిలైట్లు వెలిగేలా నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు. దుకాణాల ముందు ఉన్న డస్ట్ బిన్లను పరిశీలించి ప్రతి దుకాణం దుకాణాలతో తప్పనిసరిగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని రోడ్లను, ఫుట్ పాతులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించరాదని వ్యాపారస్తులను ఆదేశించారు. వార్డులోని ఎన్ని నివాసాలకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కలిగి ఉందని ఎమినిటీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని శత శాతం అన్ని నివాసాలకు భూగర్భమైనది వ్యవస్థ కలిగి ఉండాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.రోడ్డుపై ఉన్న మ్యాన్ హోల్స్ లో వ్యర్థాలు పడకుండా జాలీలను అమర్చాలన్నారు. అనంతరం చిన్న వాల్తేరు లోని మెంటల్ హాస్పిటల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో పరిశుభ్రతతో పాటు వేడివేడిగా ఆహారాలను అందించాలన్నారు. రోజుకు ఎంతమంది అన్నా క్యాంటీన్ ను వినియోగించుకుంటున్నారని నిర్వాహకులను ఆరా తీశారు. వాష్ బేసిన్లు, టాయిలెట్లు, పరిసరాల పరిశుభ్రత,టోకెన్ సిస్టం, వడ్డింపులను స్వయంగా పరిశీలించి అన్న క్యాంటీన్లోని విధులు నిర్వహిస్తున్న వారికి సకాలంలో జీతాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిత్యం వేడి ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, ఏ ఎమ్ ఓ హెచ్ బి.ప్రసాద్ రావు, కార్యనిర్వహక ఇంజనీరు గంగాధర్, సుధాకర్, పద్మావతి, ఉప కార్య నిర్వహక ఇంజనీరు వెల్సన్, ఏపీడి రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటు ద్వారా
# ఉపాధి అవకాశాలు పెంచాలి: గంటా



**విశాఖపట్నం, జూన్ 25, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగేలా కృషి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో బుధవారం ఏపీఐఐసీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఐటీ సహా వివిధ పరిశ్రమల కోసం మధురవాడ, ఆనందపురం తదితర ప్రాంతాల్లో సేకరిస్తున్న భూముల వివరాలను వారు తెలియజేశారు. ఇప్పటికే కేటాయించిన భూముల్లో ప్రతిపాదిత పరిశ్రమల స్థాపన.. వాటిలో కల్పించిన ఉద్యోగాలు వంటి అంశాలు ప్రస్తావించారు. భూములు తీసుకున్నప్పటికీ ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయని పారిశ్రామికవేత్తలకు నోటీసులు ఇవ్వడం ద్వారా వాటిని స్థాపించేలా చేయాలని, లేని పక్షంలో పరిశ్రమలను పెట్టడానికి ఆసక్తిగా ఉన్న వారికి నిబంధనల ప్రకారం కేటాయించే అవకాశాలను పరిశీలించాలన్నారు . అదేవిధంగా పారిశ్రామిక జోన్ లలో రోడ్లు.. విద్యుత్.. నీటి సరఫరా.. తదితర మౌలిక సదుపాయాలు కల్పన గురించి చర్చించారు. ఏపీఈపీడీసీఎల్, ఆర్టీసీ, బి.ఎస్.ఎన్.ఎల్., జీవీఎంసీ తదితర సంస్థలకు భూ కేటాయింపుల గురించి వివరించారు. భూ సేకరణ, భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు వల్ల ఉపాధి కల్పన వివరాలతో నివేదిక అందించాలని గంటా సూచించారు. సమీక్షలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.సింహాచలం, డిప్యూటీ జోనల్ మేనేజర్ హరిధర్, మేనేజర్ లోహిత్ కుమార్ పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ 2025 జిల్లాలో మెరుగైన పారిశుధ్యం కోసం వర్క్‌షాప్



**విశాఖపట్నం, జూన్ 25, మేజర్ న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ 2025లో భాగంగా, విశాఖపట్నము జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ముఖ్యమైన వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ ఛైర్మన్ పి. నారాయణమూర్తి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి యం.వి. శ్రీనివాసరావు, జిల్లా పంచాయితీ అధికారి, మరియు రూరల్ వాటర్ సప్లై అండ్ శానిటేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.వి.వి. చౌదరి పర్యవేక్షణలో జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో, స్వచ్ఛ సర్వేక్షణ బృందాలు గ్రామాలలో ఏమి పరిశీలిస్తాయి, ఏ కేటగిరీకి ఎన్ని మార్కులు కేటాయిస్తారు అనే విషయాలను వివరించారు. గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరచడం ద్వారా స్వచ్ఛ సర్వేక్షణలో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించేలా అందరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఏఈ ఆర్‌డబ్ల్యుఎస్, మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. జిల్లాను పరిశుభ్రంగా ఉంచడానికి మరియు స్వచ్ఛ సర్వేక్షణలో అగ్రస్థానంలో నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు

## నీటి సరఫరా పైప్ లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి
### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూన్ 25, మేజర్ న్యూస్:** అనకాపల్లి జోన్ లో చేపట్టిన ప్రధాన నీటి సరఫరా పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సరఫరాను సకాలంలో సంతృప్తి స్థాయిలో అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అనకాపల్లి జోన్, తుంపాల గ్రామంలో జీవీఎంసీ నీటి సరఫరా హెడ్ వాటర్ వర్క్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న అనకాపల్లి ప్రధాన నీటి సరఫరా పైపులైన్ పనులు పై సమీక్షించి, ఇప్పటికే పనులు చాలా ఆలస్యం అయ్యాయని, ఆయా పైప్ లైన్ పనులు సెప్టెంబర్ 2025 నాటికి పూర్తి అయ్యేలా గుత్తేదారులను ఆదేశించి తగిన చర్యలు చేపట్టాలని జీవీఎంసీ నీటి సరఫరా పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్ రవిని ఆదేశించారు.నీటి సరఫరా క్లోరిన్ ను పరిశీలించారు. నేటి సరఫరా సమయంలో నీటి నాణ్యతలో టర్బిడిటీ స్థాయిలను క్రమం తప్పకుండా పరిశీలించాలన్నారు. హెడ్ వాటర్ వర్క్స్ లో ఎంతమంది ఉద్యోగులు, అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఆరా తీసారు . తాగునీటి సరఫరా లో నిత్యం ప్రజలకు అందించే తాగునీటి నాణ్యతా పరీక్షలు ఏ సమయంలో చేపడుతున్నారని వార్డు ఎమినిటీస్ కార్యదర్శులను ఆరా తీస్తూ, వార్డులలో పర్యటిస్తూ నిత్యం ఉదయం సమయంలో ప్రజలకు అందిస్తున్న తాగునీరు నాణ్యత పరీక్షలు జరపాలని,రాత్రి సమయంలో వీధి దీపాలను పరిశీలించి అన్ని వీధిలోను వీధి దీపాలు వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు విధులు నిర్వహించేలా తగిన చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ కు కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనరు బి.వి.రమణ, కార్యనిర్వాహక ఇంజినీరులు ఏడుకొండలు, శేఖర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు గోపాలక్రిష్ణ, వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, జూన్ 25, మేజర్ న్యూస్:** విశాఖపట్నం జిల్లా న్యాయమూర్తి చిన్నమశెట్టి రాజును మర్యాదపూర్వకంగా బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖపట్నం జిల్లా న్యాయమూర్తి కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా మహా విశాఖ నగర పాలక సంస్థకు సంబంధించి న్యాయపరమైన అంశాలను పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి ని కమిషనర్ కోరారు.

## మహిళల జీవన ప్రమాణాలు
# మెరుగుపడాలి
### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




**పార్వతీపురం, జూన్ 25, మేజర్ న్యూస్ :** జిల్లాలోని మహిళల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. మత్స్య సంపద ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఆర్జించవచ్చుని, ఇందుకు పీఎం మత్స్య సంపద యోజన కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ మత్స్యశక్తి, జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్, గిరి బజార్ నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ మత్స్య శక్తి ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు సహాయం అందించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచి, సమాజంలో సమాన భాగస్వాములుగా చేయడానికి ఉద్దేశించిన ఒక సమగ్ర కార్యక్రమమని వివరించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మత్స్య సంపద ద్వారా ప్రస్తుతం రూ. 479 కోట్లుగా ఉన్న జీడీపీని రూ. 600 కోట్లకు పెరగాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మన్యం ప్రాంతం ఆశావాహ జిల్లా అని, ఇక్కడ కేంద్ర ప్రభుత్వం నిధులు ఎక్కువగా విడుదల అయ్యే అవకాశం ఉందని, ధర్తీ అభా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ( డిఎ జుగా ) కింద గుర్తించిన 165 గిరిజన గ్రామాల నుంచి ప్రతిపాదనలు వెళ్లాలని అన్నారు. ఈ పథకం కింద 90 శాతం వరకు సబ్సిడీ పొందవచ్చుని అన్నారు. ఈ నెల 30లోగా ప్రతిపాదనలు తమకు సమర్పించాలని కోరారు. మత్స్య సంపద పెరిగేలా అవసరమైన ట్యాంకులను గుర్తించి, కనీసం 100 ఫిష్ పాండ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతీ పాండ్ లో కనీసం లక్ష ఫ్లింగరింగ్ చేప పిల్లలు ఉత్పత్తి కావాలని, జిల్లావ్యాప్తంగా 1 కోటి చేప పిల్లలు దిగుబడి రావాలని కలెక్టర్ ఉద్బోధించారు. ఫిష్ పాండ్స్ నిర్వహణను స్వయం సహాయక బృందాలకే అప్పగించాలని చెప్పారు. జిల్లాలో ఏర్పాటు కాబోతున్న జీడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్ నిర్వహణకు అవసరమైన అన్ని అనుమతులు సిద్ధం కావాలని ఐటీడీఎ పీఓను కలెక్టర్ ఆదేశించారు. యూనిట్ నిర్వహణలో భాగంగా సిబ్బందికి శిక్షణ తప్పనిసరని సూచించారు. స్వయంగా వీడివీకె నిర్వహించుకునేంత వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. నాణ్యమైన జీడిపప్పును విక్రయించాలని, ఆకర్షనీయమైన ప్యాకింగ్ ఉండాలని అన్నారు. బ్యాచ్ నెం, తయారీ తేదీ, బార్ కోడ్, ధర తదితర వివరాలు ప్యాకింగ్ పై ఉండాలని స్పష్టం చేశారు. గ్రేడింగ్ అయిన తదుపరి వచ్చే జీడిపప్పును కూడా ఇతర ఆహార పదార్థాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. జీడిపప్పు అక్రమ రవాణా కాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. గిరి బజారు వాహనాలను అప్పగించ నున్నామని, వాటితో గిరిజన ప్రాంతాల్లో సరుకులను విక్రయించవచ్చుని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే ప్రతి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే లక్ష్యమని, ఆ దిశగా మహిళలు ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, ఏపీఓ ఎ.మురళీధర్, డిఆర్‌డిఎ పీడీ ఎం.సుధారాణి, పార్వతీపురం మత్స్యకార అధికారి శ్రీదేవి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. ఎస్.మన్మధరావు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె.సాయికృష్ణ చైతన్య, ఎల్డిఎం ఎన్.విజయ్ స్వరూప్, నాబార్డ్ ఏజీఎం దినేష్, కెవికె శాస్త్రవేత్త డా.శ్రీనివాస్ రాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిడిఆర్ ఎఫ్ఓగా సింహాచలం




**పార్వతీపురం, జూన్ 25, మేజర్ న్యూస్ :** జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారిగా పి. సింహాచలం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో విపత్తులు, వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న నాలుగు అగ్నిమాపక కేంద్రాల పరిస్థితి, సిబ్బంది, మౌలిక సదుపాయాలను గూర్చి ఆరా తీశారు.




## బీజామృతం పంటలకు అమృతం



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 25 (మేజర్ న్యూస్):** బీజామృతం పంటలకు అమృతం వంటిదని జి.ఎం.వలస మండల వ్యవసాయ అధికారిని ఆర్. విజయభారతి అన్నారు. బుధవారంజియ్యమ్మవలస మండలంలోని శిఖబడి గ్రామంలో సామూహిక బీజామృతం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో తయారు చేయించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ, బీజామృతంతో విత్తన శుద్ధి పంటల దిగుబడులకు అమృతం వలె పనిచేస్తుందని, వర్షాలు సకాలంలో పడుతున్నందున రైతులు తమ యొక్క విత్తనాలను విత్తేటప్పుడు ఏ విధమైన పురుగులు- తెగుళ్ల రాకుండా బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవడం వలన గాలి ద్వారా, నీటి ద్వారా, విత్తనం ద్వారా సంక్రమించే హానికర సూక్ష్మజీవులు నుండి రక్షణ పొందడం జరుగుతుందన్నారు. విత్తనాలను బీజామృతంతో బాగా కలియబెట్టి రెండు గంటలపాటు నీడలో ఆరబెట్టిన తర్వాత నారు మడి లో వేసుకున్నచో మొలక శాతం 100% రావడం జరుగుతుందని అన్నారు. ఈ విధంగా చేయడం వలన రైతులకు పెట్టుబడులు తగ్గి, దిగుబడులు పెరగడానికి ఆశాజనకంగా ఉండడంతో పాటు నారు ఏపుగా, పచ్చగా పెరుగుతూ, ఏ విధమైన హానికరం చేసే పురుగులు- తెగుల్లను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు ఈ విధంగా మొట్టమొదటిగా విత్తన శుద్ధి చేయడం వలన మంచి ప్రయోజనం కలుగుతుందని, అందుకు మండలంలోని రైతులందరూ కూడా సంబంధిత రైతు సేవా కేంద్రం వద్ద బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకుని తమ యొక్క క్షేత్రాలలో వేసుకొని అధిక ప్రయోజనం, అధిక దిగుబడి పొందాలని సూచించారు. అందుకు ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు కూడా రైతులకు అందుబాటులో ఉండి తగు సూచనలు - సలహాలు ఇచ్చి వారిని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్య ఇవ్వడం మంచి శుభపరిణామని అన్నారు. ఈ మేరకు మండలంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ జి. అన్నపూర్ణ, మాస్టర్ ట్రైనర్ శ్రీరామ్, సిబ్బంది ధనుంజయ, స్వామి నాయుడు, శ్యామల రైతులు ఎర్ర సత్యనారాయణ, ఎర్ర కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంగిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**గుమ్మలక్ష్మీపురం, జూన్ 25 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, కొండవాడ పంచాయితీ ఒప్పంగి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పి. శంకర్రావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాన్ని వివరించారు. ఎటువంటి రసాయనిక ఎరువులు వాడకుండా భూమిని 365 రోజులు పంటలతో కప్పి ఉంచితే అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. సమయానికి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి వ్యవసాయం చేస్తే మంచి పంటలు ఆశించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు నవధాన్య విత్తనాలు అందించారు. రాగులు వాటి దిగుబడి పురుగులు తెగులు వాటిపై వివరిస్తూ రాగి విత్తనాలు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె. భూషణ్, గ్రామ రైతులు మీనక కృష్ణారావు, పంచాయితీ సర్పంచ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ అర్జున్ రావు, పువ్వలప్రసాదు, టి.రవికుమార్, భాస్కరరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాడికొండ, దుడ్డుఖళ్ళు పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ చంద్రశేఖర్





**గుమ్మలక్ష్మీపురం, జూన్ 25 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, దుడ్డుఖళ్ళు పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి బి.చంద్రశేఖర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సిబ్బందికు పలు సూచనలు సలహాలు చేశారు. ప్రతిరోజు పాఠశాలకు ఉపాధ్యాయులు 9 గంటల లోపు వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన లీప్ యాప్ లో ఎఫ్ ఆర్ ఎస్ ను నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే విద్యార్థుల హాజరు 9:30 లోపు లీప్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు. లేని యెడల అటువంటి ఉపాధ్యాయులపై సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. అలాగే పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన బ్యాగులు, పుస్తకాలు, బూట్లు విద్యార్థులకు అందించి రికార్డులలో నమోదు చేసుకోవాలని అన్నారు. ఉన్నతాధికారులు పరిశీలనకు వచ్చిన సందర్భంగా రికార్డులను పరిశీలిస్తారని, కాబట్టి రికార్డులు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం కూడా విద్యార్థులకు రుచికరంగా మెనూ ప్రకారం అందించాలని కోరారు.

## బదిలీపై వెళుతున్న ఏటిడబ్ల్యూఓ సురేష్ కుమార్‌కు సన్మానం




**గుమ్మలక్ష్మీపురం, జూన్ 25 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం ఏ టి డబ్ల్యూ ఓ గా పనిచేస్తూ ఇటీవల కాలంలో బదిలీపై విశాఖపట్నం జిల్లాకు వెళ్తున్న సురేష్ కుమార్ ని ట్రైబల్ రైట్స్ ఫోరం నాయకులు బుధవారం తన కార్యాలయంలో చిరు సన్మానం నిర్వహించారు. ఈ ప్రాంతంలో పనిచేసిన కాలంలో గిరిజనుల విద్యాభివృద్ధి కోసం ఇప్పటివరకు ఎంతగానో కృషి చేసిన సురేష్ కుమార్ ని అభినందిస్తూ జీవితంలో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు, జిల్లా అధ్యక్షులు ఇంటికుప్పల రామకృష్ణారావు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ధోనీ సురేష్ పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## జ్వరాలు, డైయేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కొత్తవలస జూన్ 25 మేజర్ న్యూస్ :** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామ ప్రజలు కి వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్గునియా, పచ్చకామెర్లు, వాంతులు, విరోచనాలు ప్రభలే అవకాశం ఉంది కావున ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్నీ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్స్ లో సిబ్బంది, మందులు అందుబాటులో ఉన్నాయని, కుక్క కాటు, పాము కాటు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూన్ నెలా మలేరియా మాసోత్సవం సందర్బంగా వీరభద్రపురం లో సీజనల్ వ్యాధులు పై హెల్త్ అసిస్టెంట్ సత్యారావు అవగాహనా కల్పించారు. స్కూల్, మరియు అంగన్వాడీ పిల్లలు కి జ్వరాలు, స్టాప్ డైయేరియా, మలేరియా, డెంగీ పై అవగాహనా కల్పించినట్లు హెల్త్ సూపర్ వైజర్ ఈశ్వరరావు తెలిపారు. ఈ సీజన్లో చేపలు, మాంసం, గోంగూర, బిర్యానీలు, నిల్వ ఆహార పదార్థాలు తినరాదని, వేడి, వేడి ఆహారపదార్ధాలు తినాలని, వండిన ఆహార పదార్ధాలు పై మూతలు ఉంచాలని, కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని తెలిపారు. ఇంటి ముందు నీరు నిల్వ ఉండరాదని, గోలేలు, కుండీలు వారానికి ఒకసారి కడిగి అరబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్ ఈశ్వరరావు, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, ఎమ్. ఎల్. హెచ్. పి. అనూషరాణి, హెల్త్ అసిస్టెంట్ స్కూల్ హెచ్. ఎమ్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సత్యారావు, ఏ. ఎన్. ఎమ్. సత్యవతి, ఆశ వర్కర్స్ వెంకటలక్ష్మి, గౌరీ, ఎర్ణమ్మ లు, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు



**గరుగుబిల్లి, జూన్ 25, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు కలిశారు. ఈమేరకు తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నివాసంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై కొద్దిసేపు చర్చించు కున్నారు. అదేవిధంగా పార్టీని మరిం త సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు కు సూచించారు.

## ఏటి డబ్ల్యూఓకు వీడ్కోలు పలికిన గిరిజన సంఘాల నాయకులు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 25 (మేజర్ న్యూస్):** ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా విశాఖపట్నం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా బదిలీ పై వెళు తున్న గుమ్మలక్ష్మిపురం ఏటి డబ్ల్యు ఓ బీ. సురేష్ కుమార్ ను పలువురు గిరిజన సంఘాల నాయకులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. గుమ్మ లక్ష్మి పురం మండలం లో సురేష్ కుమార్ గిరిజన విద్యా అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పల్ల సురేష్, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు ఆరిక చంద్రశేఖర్ పాల్గొన్నారు

## పది పరీక్షల్లో మోడల్ స్కూల్‌కు

# మూడవ స్థానం

- గతంలో పోల్చి చూస్తే ఘోరంగా పడి పోయిన రిజల్ట్
- 90 మంది పాసయితే 96గా చెప్పుకుంటున్న ప్రిన్సిపాల్
- తప్పుడు సమాచారం ఇస్తున్న ప్రిన్స్‌పాల్‌పై చర్యలకు డిమాండ్



**మెరకముడిదాం జూన్ 25 మేజర్ న్యూస్:** గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డి వి ఎస్ అరుణ "ఆదర్శం"ను అటకెక్కించారు. అసత్య ప్రచారాలు తో ప్రిన్స్ పాల్ డి వి ఎస్ అరుణ అను నిత్యం పబ్బం గడుపుకొంటున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పడానికి అనేక వాస్తవ సంఘటనలను ఈ క్రింది పొందుపరుస్తున్నాం. ఈ పాఠశాలలో ఈ ఏడాది 90 మంది పాసైతే 96 విద్యార్థులు పాసయినట్లు ఒక పత్రికలోఈ నెల 25 రాయించుకొని తనకు తానే బూస్టింగ్ ఇచ్చుకోవడం పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. బాధ్యత గల ఒక ప్రిన్సిపల్ ఇలాంటి తప్పుడు సమాచారం చెప్పడంతో ఈ ప్రభావం విద్యార్థులపై స్పష్టంగా పడే అవకాశం ఉంది. ప్రిన్స్ పాల్ తనపై వస్తున్న ఆరోపణలు నుంచి తప్పించి కోడానికి ఇలాంటి తప్పుడు సమాచారం ఇస్తున్నారని తెలుస్తోంది. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలు లో ఆదర్శ పాఠశాల మూడవ స్థానం లో నిలవడం తో పాఠశాల క్రిడిబులిటీ దెబ్బతిన్నది! పిల్లలకు ఆదర్శం గా నిలవాల్సిన ప్రిన్స్ పాల్ గత ఏడాది సీట్లు సర్దుబాటులో చేసిన పొరపాట్లనే ఈ ఏడాది రిపీట్ చేస్తున్నారు. గత ఏడాది ఆగస్టు 3 న డిప్యూటీ డి ఇ ఓ విచారణలో నేరం రుజువు కావడం తో, చర్యలు నుంచి తప్పించి కోవడానికి డిప్యూటీ డిఇఓ ముందు తప్పును ఒప్పుకొని, ఇకపై తప్పు చేయనని ఫిర్యాదు దారినికి ప్రమాణ పత్రం ఇవ్వడం నిజం కాదా! అని ప్రిన్సిపాల్ ను ప్రశ్నిస్తున్నారు. ఆ ఫోటో ను కూడా వార్త లో ప్రచురించడం జరిగింది. గతం మర్చి ఈ ఏడాది కూడా అదే తప్పులు చేస్తూ, 534 మార్కులు కు సీటు ఇవ్వకుండా,519 మార్కులు కు సీటు యిచ్చిన కారణంగా ప్రిన్సిపాల్ పై మండల స్థాయి నాయుకుడు ఒకరు ఈ నెల 21న ఆగ్రహానికి గురి అయ్యారు. ఇది నిజం కాదని ప్రిన్స్ పాల్ చెప్పగలరా! ఇకపై తప్పులు చేయనని ఆ మండల నాయికునికి క్షమాపణ చెప్పు కోవడం నిజం కాదా ! ఇవన్నీ యధార్ధ సంఘటనలు. ఇవన్నీ ప్రిన్స్ పాల్ చేసిన తప్పులు అన్నిటికీ సాక్ష్యాలు ఉన్నాయి. మరి ఇన్ని తప్పులు చేసిన ప్రిన్స్ పాల్ పై కొన్ని పత్రికలు " గర్భాం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నిజాయితీ కి మారు పేరని", "ఎటువంటి తప్పులకు ఒప్పుకోని ధైర్యసాలి" అని "పాఠశాల ముఖ చిత్రం ను మార్చేసిన ప్రిన్సిపాల్" అని రాశారు. ప్రిన్స్ పాల్ ఆలా రాయించుకున్నారు. ఇలా బూస్టింగ్ వార్త రాయించుకున్న విషయాన్ని ప్రిన్స్ పాల్ విజ్ఞతకే వదిలేద్దాం. గత ఏడాది తప్పుకు ఒప్పుకొని ఫిర్యాదు దారునుకు డిప్యూటీ డిఇఓ ఎదుట క్షమాపణ పత్రం ఇచ్చిప్పుడు ప్రిన్స్ పాల్ కు ఇప్పుడున్న ఈ "ధైర్యం" ఎటు పోయిందని ప్రిన్సిపాల్ పై కొందరు సెటైర్లు వేస్తున్నారు. ప్రిన్స్ పాల్ సారథ్యంలో పదవ తరగతి ఫలితాలను మూడో స్థానంలో కి తీసుకు వెళ్ళడమేనా ! కాలేజి ముఖ చిత్రం మార్చడం" అని నవ్వుకొంటున్నారు. చెప్పేవి శ్రీరంగ నీతులు డాస్, డాస్ అన్నట్లు ప్రిన్స్ పాల్ తమ అసమర్ధతను కప్పిపుచ్చుకోవడానికి వాస్తవాలను వక్రీకరించి తప్పులును , ఒప్పులుగా చూపించి తనను తానే పొగుడుకుంటున్నట్లు పత్రికల్లో రాయించు కోవడం ఆ ప్రిన్స్ పాల్ పై బహిరంగ విమర్శలు వస్తున్నాయి. కాగా ఆదర్శ పాఠశాలకు 10 ట్రిపుల్ ఐటీ సీట్లు రావడం ముమ్మాటికీ వాస్తవం. కానీ చేసిన తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రిన్సిపాల్ తమ పాఠశాలకు10 త్రిపుల్ ఐ.టి సీట్లును చూపించి ఆమెపై వస్తున్న ఆరోపణలను డైవర్టు చేయడానికి, "మెరిట్ " పై వచ్చాయని చెప్పుకోవడంలో నిజం లేదు. ఆ సీట్లు మెరిట్ కు వచ్చాయా! లేదా ! ఏ ప్రామాణికం ప్రకారం వచ్చాయో ! సమగ్ర వార్తా కథనం రేపటి వార్త లో చూడ వచ్చును.

## పశువులకు మెరుగైన చికిత్స అందించేందుకు కృషి: దేవరాజు



**లక్కవరపుకోట జూన్ 25 మేజర్ న్యూస్:** పాడి రైతులకు అందుబాటులో ఉంటూ పశువులకు మెరుగైన చికిత్స అందించడంలో ముందంజలో ఉంటానని కొత్తగాబదిలీ పైన వచ్చి విధుల్లో చేరిన ఎల్ కోట వెటర్నరీ హాస్పిటల్ డాక్టర్ ఏస్ దేవరాజ్ తెలిపారు పశువులకు సీజనల్గా వచ్చే వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించడంతోపాటు ప్రభుత్వం అందించే పథకాలను ఎప్పటికప్పుడు పాడి రైతులకు అందజేయడం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు పశువులకు ఎటువంటి వ్యాధి లక్షణాలు ఉన్నా దగ్గరలోని రైతు భరోసా కేంద్రం లో ఉండే వెటర్నరీ అసిస్టెంట్లను సంప్రదించాలని వారి ద్వారా మీకు తగిన సహాయం అందకపోతే నేరుగా ఎల్కోట పశువైద్యశాలకు పశువులను తీసుకొని రావచ్చని ఆయన అన్నారు

## దుడ్డుఖల్లు పంచాయతీలో క్లోరినేషన్ డ్రైవ్



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 25 (మేజర్ న్యూస్):** ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా కురుస్తున్న కారణంగా గుమ్మ లక్ష్మీపురం మండలం, దుడ్డు ఖళ్ళు పంచాయతీలో గల అన్ని వాటర్ సోర్సెస్ లో క్లీనింగ్ అండ్ క్లోరినేషన్ డ్రైవ్ ను నిర్వహించామని సర్పంచు నిమ్మక నీలావతి అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు సలహాలు చేసామని తెలిపారు. రానున్నది వర్షాకాలం కాబట్టి పంచాయతీలో ముందస్తుగా ఎటువంటి రోగాలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు క్లోరినేషన్ డ్రైవ్ ను నిర్వహించామని తెలిపారు. అలాగే పంచాయతీలో ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయరాదని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, బిజెపి నాయకులు నిమ్మక సింహాచలం ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గిరిజన ప్రజల జీవన విధానంపై ఆరా



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 25 (మేజర్ న్యూస్):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం గిరిజన ప్రజల జీవన విధానం ఆరా తీశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వరం మరియు ఎన్ఎస్ ఎస్ పి ఓలు డి.రామయ్య మరియు శ్రీ వాణి స్వరూప మరియు రస్తాకుంటు బాయి కృషి విజ్ఞాన కేంద్ర సైంటిస్ట్ ఉమా జ్యోతి లు పాల్గొన్నారు. ఈ మేరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం విద్యార్థులు అంతా కలిసి జాతీయ సేవా పథకంలో భాగంగా ఎస్.కలి గొట్టు గ్రామాన్ని సందర్శించి అక్కడ ప్రజల యొక్క జీవన విధానాన్ని క్షుణ్ణంగా విద్యార్థులు మరియు అధ్యాపకులు తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని ఆ గ్రామంలో జాతీయ సేవా కార్యక్రమాల్ని చేస్తామని తెలిపారు.

## ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పాలకొండ, జూన్ 25, మేజర్ న్యూస్:** స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా ఏర్పడి 70 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భానికి తోడు ఎస్బీఐ స్టాఫ్ పురస్కరించుకుని పార్వతీపురం రీజియన్ వ్యాప్తంగా ఉన్న ఎస్బీఐ బ్రాంచ్ లలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు ఉద్యోగులు. వివరాల్లోకి వెళితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ పిలుపు మేరకు అదే విధంగా అల్ ఇండియా స్టేట్ బ్యాంకు స్టాఫ్ యూనియన్ జనరల్ సెక్రటరి కామ్రేడ్ ఎల్. చంద్రశేఖర్ పిలుపుమేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు మెగా రక్తదానం శిబిరం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా పార్వతిపురం రీజియన్ లో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో సుమారు కొన్నియూనిట్లు పైబడి రక్తం దానం చేయడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి దీన్ని అందించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ మేనేజర్ ఉదయ్ కుమార్ సింగ్ ,స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ కామ్రేడ్ కిషోర్ , స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ రీజనల్ సెక్రటరీ కామ్రేడ్ వెంకటరమణ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జగన్మోహన్, రెడ్ క్రాస్ ప్రతినిధులు పెంకి చైతన్య కుమార్, కే సత్యనారాయణ, జి రమణ అన్ని బ్రాంచీలు లోకల్ సెక్రటరీస్, ఉద్యోగులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఫౌండర్ కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ అనేక మంది ఉద్యోగులు రక్త దానం చేయడం జరిగింది. ఈ మెగా రక్తదాన శిబిరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో జరుగగా.. ఇంకోవైపు న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో పాలకొండ సీతంపేట వీరఘట్టం క్లస్టర్లలో కూడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా మొత్తం కలిపి కొన్ని యూనిట్లు రక్తం ఉద్యోగులు దానం చేయడం, ఎస్బీఐ ఉద్యోగులు సమాజంపై ఉన్న దాతృత్వాన్ని కూడా ఇలా చాటుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు. స్టేట్ బ్యాంక్ స్టాఫ్ యూనియన్ ఫౌండర్ కామ్రేడ్ తారకనాథ్ చేసిన సేవలను గుర్తింపుగా, ఆ మహానేత వర్ధంతి నాడు జిల్లాలో ఉన్న అన్ని బ్రాంచ్ లలో తాత్కాలిక ఉద్యోగులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నిత్యం వృత్తిగత వ్యవహారాల్లో క్షణం తీరికలేని ఉద్యోగులను ఏకతాటిపైకి తెచ్చి.. ఎస్బీఐ డబ్బై వసంతాల వేడుకకు తోడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఫౌండర్ కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన మౌకిక స్థైర్యాన్ని, దిశానిర్దేశాన్ని అందించిన స్టేట్ బ్యాంక్ స్టాఫ్ మంచు శేఖర్ బెహరా యూనియన్ రీజనల్ సెక్రటరీ కామ్రేడ్ వెంకటరమణ సేవల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.

## ఆర్ఇసిఎస్‌లో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి



**చీపురుపల్లి జూన్ 25 మేజర్ న్యూస్:** చీపురుపల్లి గ్రామీణ విద్యుత్ సరఫరా సహకార సంఘం (ఆర్ఇసిఎస్) లో జరిగిన అవినీతి, అక్రమాలకు పాల్పడి అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా సామాజిక ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా అప్పారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలను నియమించి కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడిన ఆర్ఈసెస్ ఎండిపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చీపురుపల్లి ఆర్ఇసిఎస్ లో జరుగుతున్న అక్రమాల పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆర్ ఇ సి ఎస్ పరిధిలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగ నియమకాలు జరిపిన ఉన్నత అధికారులందరినీ విచారించి నివేదిక అనంతరం చర్యలు చేపట్టాలన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి



**పాలకొండ, జూన్ 25, మేజర్ న్యూస్:** జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పార్వతీపురం మన్యంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీపు యాత్ర ప్రారంభ సభ పాలకొండ పాత బస్టాండ్ ఆవరణలో ప్రారంభం అయ్యింది. బి అమర వేణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పి తేజేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు ప్రధాన కార్యదర్శి వై మన్మథరావు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు గిరిజన సంఘం నాయకులు ఎం తిరుపతిరావు తదితరులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ రైతు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని కార్పొరేట్లకు అనుకూల విధానాలు కార్మికులకి నష్టం చేసే విధానాలు తీసుకు వస్తున్నాయని విమర్శించారు నాలుగు లేబర్ కోడు రద్దు చేయాలని స్కీం వర్కర్లు కనీస వేతనాలు 26,000 చెల్లించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగం రెగ్యులర్ చేయాలని అసంఘటితరం కార్మికులకు సమగ్ర శాసన చట్టం చేయాలని ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరణ ఆపాలని ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు 25వ తేదీ పాలకొండలో ప్రారంభమైన జీపు యాత్ర 27వ తేదీ సాలూరులో ముగుస్తుందని జిపి యాత్ర పాల్గొన్న ప్రతినిధి బృందం సిఐటియు జిల్లా అధ్యక్షులు ధావాల రమణారావు ప్రధాన కార్యదర్శి వై మన్మథరావు సిఐటియు జిల్లా నాయకులు వి ఇందిరా జి జ్యోతి కే గౌరీశ్వరి ఎన్ హిమప్రభ కె రాము కి ఖండాపు ప్రసాదరావు జి శారద శ్రీదేవి చిట్టమ్మ జై గోవిందరావు సిహెచ్ సురేష్ దూసి దుర్గారావు తదితరులు బృందానికి పూల దండలు వేశారు అనంతరం జీపు యాత్రను రాష్ట్ర కార్యదర్శి పి తేజేశ్వరరావు జండా ఊపి ప్రారంభించారు పాత బస్టాండ్ నుండి అన్న క్యాంటీన్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు భవనము ఆటో మార్కెట్ కళాశాలు మున్సిపాలిటీ అంగనవాడి ఆశ తదితర రంగాల నుండి పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అధిక ధరలకు విక్రయించే ఎరువుల షాపులపై చర్యలు తీసుకోవాలి



**బాడంగి, జూన్ 25, మేజర్ న్యూస్:** మండలంలోని అనేక ఎరువుల దుకాణాలు రైతుల నుండి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి అధిక డబ్బులు వసూలు చేస్తున్నాయని అటువంటి షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఎంఏఓ జి సూర్య ప్రకాష్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాడంగి మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి ఏ సురేష్ వినతి పత్రం అందించారు రైతులు సీజన్ సమయంలో అవసరమైన ఎరువులు కొనుగోలు చేయడానికి షాపులకు వెళ్లినపుడు, అక్కడ యాజమాన్యం అవసరం లేని రసాయనాలను కూడా బలవంతంగా విక్రయిస్తున్నదని ఆయన ఆరోపించారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు యొక్క బిల్లును వెంటనే రైతులకు ఇవ్వాలని ఆయన కోరారు దీనిపై ఎం ఏ ఓ సూర్య ప్రకాష్ ను సూర్య ప్రతినిధి వివరణ కోరగా ఈరోజు బాడంగి సచివాలయం వన్ లో ఎరువుల షాపులు డీలర్లు అందరితోనూ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది అని అధిక ధరలకు ఎరువులు అమ్మకాలు జరిపినట్లయితే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని రైతులు తీసుకున్న ఎరువులకు వెంటనే బిల్లులు రైతులకు ఇవ్వాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని ఎరువుల డీలర్లు లను హెచ్చరించినట్లు ఆయన తెలిపారు

## వరి వెదజల్లుకునే విధానంతో లాభ దాయకం




**మక్కువ, జూన్ 25(మేజర్ న్యూస్) :** ఈ ఖరీఫ్ సీజన్లో వరి పండించే రైతులు నేరుగా పొలంలో ఎద జల్లుకుంటే ఖర్చు తగ్గడంతో పాటు లాభదాయకంగా ఉంటుందని మక్కువ మండల వ్యవసాయ అధికారి చింతల భారతి తెలిపారు. బుధవారం నాడు మక్కువ మండలం పనసభద్ర గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వారి పండించే రైతులు వెదజల్లే విధానం వల్ల ఖర్చు తగ్గించుకోవడమే గాక అధిక దిగుబడులు సాధించవచ్చని ఆమె సూచించారు. ఖరీఫ్ సీజన్లో మేలైన వ్యవసాయం, శాస్త్రీయ మెలికవులు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గురించి రైతులకు తెలియజేసారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ప్రతీ రైతు పాటించాలని, రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకండి తగ్గించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో వేసిన నవధాన్యాలు పొలం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జె చంద్రశేఖర్, ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జి ఉర్లక నాగార్జున, ఐసిఆర్పీలు రెడ్డి సుందరరావు, దీసరి వెంకటరావు, కొండతామర అప్పలరాజులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఎన్ఎంయు ఉద్యోగుల గెట్ మీటింగ్



**పాలకొండ, జూన్ 25, మేజర్ న్యూస్:** పాలకొండ డిపో ఎన్ఎంయుఏ ఉద్యోగులు గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది విజయ నగరం జోన్ -1లో వివిధ సమస్యలపై యాజమాన్యానికి సమ్మె నోటిస్ ఇచ్చిన సందర్భంగా గౌరవ ఈడి కమిటీతో చర్చించి జోనల్ కమిటీ వారు ఉద్యోగ భద్రత సర్కులర్ 1/2019 ను తక్షణమే అమలు చేసే విధంగా చర్యలు తీసుకున్నందున మరియు మిగతా సమస్యలపై సానుకూల దృక్పథంతో ముందుకు వెళుతున్న యాజమాన్యానికి మరియు ఎన్ఎంయుఏ అగ్ర నాయకత్వానికి . సెక్యూరిటీ ఆఫీసర్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని తెలిపారు అలాగే ఉద్యోగుల పక్షాన పోరాడే యూనియన్ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ అని పాలకొండ డిపో ఎన్ఎంయుఏ కార్యదర్శి వావిలపల్లి రాజేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు ఎస్టీ రావు. సిసిఎస్ డెలిగేట్ ఎం వైకుంఠం. బి ఎల్ నారాయణ గారు కె పి ప్రసాద్. జేఎస్ చలం. వై నిలయ. టీ ధర్మాంబా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామంలో దర్తి అబా భావగిరి అభియాన్ పథకం



**బొబ్బిలి, జూన్ 25, మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలంలో సిహెచ్ బొడ్డవలస సచివాలయ పరిధిలో నిమ్మలపాడు గ్రామంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన లిదర్తి ఆబా భాగిదరి అభియాన్లికార్యక్రమము బుధవారం నిర్వహించడమైనది. అందు స్థానిక ఎంపీడీవో పి. రవికుమార్ డిప్యూటీ ఎంపీడీవో అల్లు భాస్కరరావు, మెడికల్ ఆఫీసర్ , వెలుగు ఏపీఎం భాగ్యలక్ష్మి, ఏ పీ ఓ రాజు వివిధ రకాల డిపార్ట్మెంట్లు అధికారులు, పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది మెడికల్ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది హాజరైనారు. ప్రజలకి అన్ని విషయాలు తెలియపరిచి గ్రామ సభ నిర్వహించడమైనది. అనంతరం నిమ్మలపాడు గ్రామంలో అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసిన స్థానిక ఎంపీడీవో డిప్యూటీ ఎంపీడీవో వారి వెంట పంచాయతీ కార్యదర్శి సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఉన్నారు. బొబ్బిలి మండలంలో సిహెచ్ బొడ్డవలస సచివాలయ పరిధిలో నిమ్మలపాడు గ్రామంలో ఆధార్ సెంటర్ ను ఎంపిడిఓ పి రవికుమార్ తనిఖీ చేశారు.

## నర్సిపురం గ్రామంలో పట్టాలిచ్చిన పేదలకు భూములు అప్పగించాలి




**పాలకొండ, జూన్ 25, మేజర్ న్యూస్:** 2008-09 సంవత్సరంలో వీరఘట్టం మండలం నర్సిపురం గ్రామంలో 151 మంది పేదలకు పట్టాలు ఇచ్చినప్పటికీ భూములు అప్పాజెప్పాలేదని ఆనాటి నుంచి నేటి వరకు లబ్ధిదారులైన పేదలు అనేక పర్యాయాలు స్థానిక తహసిల్దార్ మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి పాలకొండ మరియు ఉమ్మడి జిల్లా శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలు చేసి చివరగా భూములు లబ్ధిదారులకు పంచుటకు సిద్ధమైన సమయంలో మరల వాయిదా పడిందని అప్పట్నుంచి ఇప్పటివరకు పేదలు పలుమార్లు తమ హక్కుగా ఉన్న భూములు కోసం ఆందోళన చేస్తూ అందులో భాగంగా మంగళవారం స్థానిక వీరఘట్టం తహసీల్దార్ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో సిపిఐ పార్టీ ఆదోనిలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయగా తాసిల్దార్ గారికి సమస్యను వివరించితిమి దీనిపై వారు స్పందిస్తూ వాస్తవ విషయాలను పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ముందుగా పట్టాదారులైన పేదలతో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్, పాలకొండ నియోజకవర్గం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొత్స మోహన్ రావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ,వీరఘట్టం మండలం నర్సిపురం గ్రామ రెవిన్యూ పరిధిలో 2008-09 సంవత్సరంలో 151 మందికి సుమారు ఎకరం భూమి చొప్పున ఆనాటి రెవెన్యూ అధికారులు ఎంపిక చేసిన అర్హులైన పేదలకు పట్టాలిచ్చియున్నారు కానీ నేటికీ ఆ భూమిని పట్టాదారులకు పంచ లేదు. ఆ పట్టాదారులలో ఇప్పటివరకు అనేకమందికి రైతు భరోసా ఇతర ప్రభుత్వ పథకాలు అందుకొని లబ్ది పొందుతున్నారు.పట్టాలు పేదల చేతిలో ఉన్నాయి గాని భూములను అధికారులు పేదలకి దాఖలు పరచడం లేదు. పట్టాలిచ్చిన లబ్ధిదారులకు భూములు అప్పజెప్పాలని అనేకమార్లు పేదలు మండల తాసిల్దారు వారికి డివిజన్ రెవెన్యూ అధికారి వారికి జిల్లా అధికారి వారికి అనేకమార్లు విన్నవించును ఆ సమస్యను పరిష్కరించకుండా కాలయాపన జరుగుతుంది . ఇప్పటికైనా ఎమ్మార్వో నర్సిపురం గ్రామ పేదలకు ఇచ్చిన పట్టాలకు భూములు అప్పజెప్పాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నర్సిపురం గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేద పట్టాదారులందరూ పాల్గొన్నారు.


## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఎనిమిది మందికి జరిమానా

### మక్కువ ఎస్ఐ వెంకటరమణ



**మక్కువ, జూన్ 25, (మేజర్ న్యూస్):** మద్యం తాగి వాహనం నడిపిన ఎనిమిది మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా ఒక్కొక్కరికి పది వేల రూపాయలు వంతున మెజిస్ట్రేట్ జరిమాన విధించినట్టు మక్కువ ఎస్ఐ, ఎం వెంకటరమణ తెలిపారు. మరోమారు తాగి వాహనం నడిపి పట్టుబడితే జైలు శిక్ష విధించడం జరుగుతుందని మెజిస్ట్రేట్ హెచ్చరించినట్టు ఆయన తెలిపారు. అంతేగాక లైసెన్సు రద్దు చేయడమే గాక అవసరం అయితే జీవితకాలం లైసెన్స్ రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సాలూరు మెజిస్ట్రేట్ హెచ్చరించినట్టు ఆయన తెలిపారు. తాగి వాహనాలు నడిపితే చర్య తప్పవని ఈ సందర్భంగా మక్కువ ఎస్ఐ వెంకటరమణ హెచ్చరించారు.

## పోలింగ్ కేంద్రాల్లో అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారికి తెలిపాలి: ఆర్డీవో రామ్మోహనరావు



**బొబ్బిలి, జూన్ 25: మేజర్ న్యూస్:** భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం మరియు జిల్లా ఎన్నికల అధికారి అండ్ జిల్లా కలెక్టర్ సూచనలు ప్రకారం బొబ్బిలి రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మోహనరావు ఆధ్వర్యంలో పలు రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రల రేషనలైజేషన్ అనగా 1200 మంది ఓటర్లు దాటిన 26 పోలింగ్ కేంద్రాలను రెండు పోలింగ్ కేంద్రాలుగా విభజన చేయబడుతుందిమని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలు పై ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు అనగా బిల్డింగ్ పూర్తి శిదిలావస్థలో ఉన్న యెడల అందరు రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రకారం సదరు పోలింగ్ కేంద్రాలను అనగా ప్రస్తుత పోలింగ్ కేంద్రముల స్థానంలో అందుబాటులో అక్కడే ఉన్న నూతన ప్రభుత్వ కార్యాలయం/భవనంలోకి మార్చుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. మన నియోజకవర్గం పరిధిలో మొత్తం 26(బొబ్బిలి 21 %డ% రామభద్రపురం 05, మొత్తం 26) పోలింగ్ కేంద్రాలు 1200 మంది ఓటర్ల కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇప్పుడు ఈ 26 పోలింగ్ కేంద్రల స్థానములో అదనముగా అనగా క్రొత్తగా మరో 26 క్రొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడును. ఈ విషయమై పొలిటికల్ పార్టీలతో చర్చించిన పిదప, 1200 ఓటర్లు దాటిన ప్రస్తుత 26 పోలింగ్ కేంద్రలకు అదనంగా క్రొత్తగా మరో 26 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటానికి జిల్లా కలెక్టర్ వారికి నివేదిక పంపుట జరుగుతుందని చెప్పారు.పోలింగ్ కేంద్రాల్లో వసతులు అనగా బేసిక్ మినిమం ఫెసిలిటీస్ (బిఎంఎఫ్) విషయమై చర్చించడం జరుగుతుంది. అలాగే ఇతర అంశములపై కూడా చర్చించడం జరుగుతుంది. ఈ అంశములు అన్నియూ గౌరవ జిల్లా కలెక్టర్ వారికి తే.30.06.2025దీ లోగా ఆమోదం నిమిత్తం ప్రతిపాదనలు పంపవలసి ఉన్నది.

## చెట్టుకు ఉరివేసుకొని యువకుడు మృతి

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం.. ప్రేమ విఫలమే కారణమా..?



**రామభద్రపురం, జూన్ 25 మేజం న్యూస్:** మండల కేంద్రంలోని కొట్టక్కి బ్రిడ్జి సమీపంలో చెట్టుకు ఉరి వేసుకొని ఒక యువకుడు మృతిచెందినట్లు ఎస్ఐ వెలమల ప్రసాద్ తెలిపారు. సాలూరు మండలం జిగిరాం గ్రామానికి చెందిన నులక ప్రశాంత్ కుమార్ (26) ఈ నెల 5వ తేదీన ఇంటి నుంచి బ్యాగుతో బయటకు వచ్చాడని, అప్పటి నుంచి కనబడక పోవడంతో తల్లి దండ్రులు సాలూరు పోలీసు స్టేషన్లో తప్పిపోయినట్లు ఫిర్యాదు చేశారు. అయితే మృతుడుకు ఒక కుమారుడు, కుమార్తె ఉండగా భార్యతో విడిపోయాడు. మృతుడు లారీ క్లీనర్ పనిచేస్తున్నాడు. రోజూ మద్యం సేవించి రావడంతో తల్లి వసంత మందలించడంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడని, ఆ క్రమంలో చెట్టుకు షర్టుతో ఉరివేసుకొని మృతిచెందినట్లు అనుమా నిస్తున్నారు. అయితే మృతుడు పాలకొండలో ఉన్న తన ప్రియురాలితో ఆఖరిగా సంభాషించి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపాడని తెలిసింది. ఇతను చనిపోయి సుమారు 20 రోజులు కావడంతో మృతదేహం పూర్తిగా కుళ్లిపోయింది. సంఘటనా స్థలం వద్దే బాడంగి వైద్యాధికారి నాగేశ్వరరావు పోస్టుమార్టం నిర్వహించారు. కొట్టక్కి వీఆర్వో కిలపర్తి మహేష్ ఫిర్యాదు మేరకు బుధవారం ఈ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్యతోపాటు బాబు కూడా భార్యతో వెళ్లిపోవడంతో మనసు విరక్తి చెందిన ఆత్మహత్య చేసుకున్నట్లు భావిసు న్నారు. సంఘటనా స్థలం వద్ద తల్లి వసంత, తండ్రి బాలరాజులు, బంధువులు బోరున విలపించారు. సంఘటనా స్థలాన్ని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. నారాయణరావు పరిశీలిం చారు. ఎస్ఐ వెలమల ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు సహకరించాలి



**చీపురుపల్లి జూన్ 25 మేజర్ న్యూస్:** రైతుల సంక్షేమానికి డీసీసీబీ బ్యాంకులు సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించినట్టు జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతి కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబుని నాగార్జున కలిశారు. ఈ సందర్భంగా డిసిసిబి పరిధిలో రైతులకు అవసరమైన సేవలను త్వరితగతిన అందజేయాలని, అదేవిధంగా బకాయిలను కూడా వసూలు చేయాలని చంద్రబాబు సూచించినట్టు నాగార్జున తెలిపారు. రైతులకు అవసరమైన సేవలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా నాగార్జున ముఖ్యమంత్రి కి వివరించినట్టు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా చక్రధర్



**చీపురుపల్లి జూన్ 25 మేజర్ న్యూస్:** మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా మారోజు చంద్రశేఖర్ నీ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం పట్టణములోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడిగా సర్వసిద్ధి భాస్కరరావు, కార్యదర్శిగా పట్నాల ఈశ్వరరావు, సహాయ కార్యదర్శిగా బంగారు గోపి, కోశాధికారిగా అనుపోజు రాము, గౌరవ అధ్యక్షులుగా అనుపోజి వెంకటనారాయణ, ముఖ్య సలహాదారుగా బోనుమద్ది వీరాచారితో పాటు 9 మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. అదేవిధంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులుగా కొమ్ము నారాయణరావు, లంకలపల్లి ఈశ్వరరావు, రామకృష్ణ, గిరి, ఏ రమేష్ తదితరులను ఎన్నుకున్నారు.

## పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుని నియమించాలి



**దత్తిరాజేరు జూన్ 25 మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సబ్జెక్టు వారి పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులని నియమించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్ అసోసియేషన్ సెక్రటరీ మిత్తి రెడ్డి ఈశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా పాఠశాల విద్య మెరుగుపడాలంటే సబ్జెక్టు వారి బోధన ఎంతో దోహదపడుతుందన్నారు. గణితము ,సోషల్, సైన్స్ స్టడీస్ వంటి సబ్జెక్టులకు ప్రత్యేక ఉపాధ్యాయులు ఉంటే ఆయా సబ్జెక్టులపై మరింత దృష్టి సారించి సమగ్రమైన బోధన అందించడంతో విద్యార్థులకు నైపుణ్యం పెరిగేందుకు ఉపయోగపడుతుందన్నారు. అంతేకాకుండా విద్యార్థులు సమర్థవంతంగా విద్య నభ్యసించి భవిష్యత్తులో పోటీ ప్రపంచంలో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యాశాఖ అధికారులు తగు చర్యలు చేపట్టి పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నిర్మించాలని ఈ సందర్భంగా పత్రికా ముఖంగా కోరడం జరిగిందన్నారు

## సబ్బవరంలో పర్యటించిన
# జడ్పీ సీఈఓ పి నారాయణ



**సబ్బవరం, జూన్ 25, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలో బుధవారం జడ్పీ సీఈఓ పి నారాయణ మూర్తి సబ్బవరం మండలం నందు అసకపల్లి మరియు ఆరిపాక ఎస్ డబ్ల్యు పి సి షెడ్స్ ను పర్యవేక్షించడం జరిగినది . చెత్త ను డోర్ టు డోర్ కలెక్షన్ జరిపే విదంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలుజారీచేసియున్నారు. ఈ కార్యక్రమం లో ఎం పి డి ఓ పి పద్మజ, ,పంచాయతి కార్యదర్శులు మరియు సిబ్బంది పాల్గొన్నారు .

# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి
## - సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్



**అచ్చుతాపురం, జూన్ 25, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఆదేశాల మేరకు అత్యవసర సైబర్ భద్రత కొరకు సైబర్ నేరగాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మ గణేష్ మండల ప్రజలను గుర్తుతెలియని ఫోన్ నెంబర్ నుంచి వచ్చే కాల్స్ నుంచి అప్రమితంగా ఉండాలి పర్సనల్ ఇన్ఫర్మేషన్ బ్యాంకు ఎకౌంట్స్ ఫోన్ నెంబర్లు వివరాలు దీనిపైన ఈ సైబర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టి ఎస్పి పెట్టారని ఎలాగా ఏమైనా ఫోన్లో వస్తే ఎవరికి పర్సనల్ గా ఉంచుకోకుండా తప్ప తెలియపరచకూడదని ఆయన కోరారు. ఎస్ఎంఎస్, వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రజలకు నకిలీ ఏపీకే ఫైలు ఎస్బిఐ రివార్డు యాప్, ఇన్కమ్ టాక్స్ రిఫండ్ యాప్, ఎలక్ట్రిసిటీ బిల్ ఓవర్ యాప్ వంటివి పంపబడుతున్నాయి. ఇవి అధికారిక యాప్లు కావని చెప్పారు. ఇవి ప్రజల బ్యాంక్ అకౌంట్ల వివరాలు, ఓటీపీలు, కాంటాక్టు, ఫోన్ దాటాలు దొంగలించి బ్యాంకు ఖాతాల నుండి ఖాతాల నుండి నగదు కాల్ చేస్తున్నారని తెలియజేశారు. లింకులు ద్వారా వచ్చిన ఏపీకే ఫైలను డౌన్లోడ్ చేసుకోవద్దని సూచించారు. మీ ఫోన్ లకు వచ్చిన యాప్లపై అనుమానం వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్ విజ్ఞప్తి చేశారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ మాడుగుల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా "వేగి రామారావు"



**కె.కోటపాడు, జూన్, 25, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మాడుగుల నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశము మాడుగుల తులసీ కళ్యాణమండపంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ జర్నలిస్టు సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు హాజరయ్యారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ మాడుగుల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రాజబాబు ప్రధాన కార్యదర్శిగా వేగి రామారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా సహాయ కార్యదర్శిగా కుబిరెడ్డి సన్నిబాబు నియమితులయ్యారు. ఈ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి. వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి ఏ. ఖాదర్, ఎస్.కె భాష, బి. ఈశ్వరరావు, బి .శ్రీనివాసరావు , కె .మదన్, యలమంచిలి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు. మాడుగుల నూతన కార్యవర్గం సభ్యులు సీనియర్స్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో
# నషా ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీ



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 25, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రం మరియు నియోజకవర్గ కేంద్రాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీని గురువారం సాయంత్రం 4.30 గంటల నుండి 5.30 గంటల వరకు పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం లో నషా ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీ కార్యక్రమం పై జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావుతో కలిసి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమన్ని ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించేలా రూపొందించాలని సూచించారు. వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు, డి ఎస్పీ లు, సీ ఐ లు, ఎంపీడీఓ లు,తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గలలో భారీ ఎత్తున నిర్వహించాలని ఆమె ఆదేశించారు. భవిష్యత్ తరాల రక్షణలో భాగస్వామ్యం అవ్వండి %-% నషా ముక్త భారత్ అభియాన్ ర్యాలీకి యువత, మహిళలు, విద్యార్థులు, గ్రామ /వార్డు సచివాలయల సిబ్బంది మరియు ఆశా, అంగన్వాడీ వర్కర్లు ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. "యువత గంజాయి, డ్రగ్స్, మద్యపానం వంటి దురాచారాల వలలో పడకుండా ఉండే విధంగా వారిలో చైతన్యం కలిగించడమే మన బాధ్యత అని, నేటి తరానికి, రేపటి భవిష్యత్ పౌరులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజంను అందించాలంటే, ఈ విధమైన చైతన్య ర్యాలీలు కీలకమైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కేవలం అవగాహన కార్యక్రమం కాక, ఒక సామాజిక ఉద్యమంగా మారాలన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ భారీ ర్యాలీని కార్యక్రమం జిల్లా కేంద్రంలో రేపు గురువారం సాయంత్రం 4.30 గంటల నుండి 5.30 గంటల వరకు అనకాపల్లి పట్టణం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుండి పెంటకోట భవనం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. అదే సమయంలో అన్ని నియోజకవర్గ ప్రధాన పట్టణ కేంద్రల్లో ర్యాలీలు, అవగాహనా సదస్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ నియోజకవర్గ ప్రధాన పట్టణ కేంద్రాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నారని వివరించారు. నియోజకవర్గ పట్టణ కేంద్ర ల్లో జరిగే ర్యాలీలో పాల్గొనకపోతె మండల కేంద్రాల్లో జరిగే ర్యాలీ లు అవగాహన సదస్సులో పాఠశాలలు, కళాశాలల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, అంగన్వాడీ ,ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలాని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను రౌండ్ టేబుల్ చర్చలు, ప్రచార ర్యాలీలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, మైమ్స్ వంటివి ఉపయోగించి చైతన్యవంతంగా మలచాలని సూచించారు. ప్రతి అధికారి తమ పరిధిలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలసి ర్యాలీలో పాల్గొని "నషా ముక్త భారత్ అభియాన్" లక్ష్యాన్ని సాకారం చేయడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ లు షేక్ అయిషా, వీ వీ రమణ, డి ఎస్పీ లు, సీ ఐ లు, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల...



**నరసన్నపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:** నరస న్నపేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని జమ్ము జంక్షన్, జమ్మూ, తామరపల్లి, గ్రామాల పరిధిలో శు క్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకర్రావు ఒక ప్రకట నలో తెలియజేశారు. విద్యుత్ లైన్ల వెంబడి ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు ప్రక్రియ, 11 కెవి నరసన్నపేట నాలుగువ ఫీడర్ మెయింటినెన్స్ పనులు నిర్వహించేందుకు, విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగ దారులు సహకరించాలని నరసన్నపేట ఏఈ కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# నష ముక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
## మండల ప్రత్యేక అధికారిని సుభాషిణి



**కశింకోట, జూన్ 25, మేజర్‌న్యూస్:** నస ముక్తి కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని కశింకోట మండలం ప్రత్యేక అధికారిని సుభాషిని తెలిపారు. ఎంపీడీవో వి.వి రవికుమార్ అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుభాషిని మాట్లాడుతూ గురువారం సాయంత్రం నాలుగున్నర గంటల నుండి, ఐదున్నర గంటల వరకు నీ ఇస్ వర్గ స్థాయిలో నషా ముక్తి ర్యాలీ నిర్వహించుటకు అందరూ అధికారులు కృషి చేయాలని అన్నారు.కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, మండల విద్యాశాఖ అధికారులు కేవీ సురేష్, కె ఎస్ ఎన్ మూర్తి, ఎస్సై కె. లక్ష్మీనారాయణ, తహసిల్దార్ జి. సత్యనా రాయణ, డిప్యూటీ తాహసిల్దార్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 25, మేజర్‌న్యూస్:** పౌర సరఫరాల శాఖ కమిషనర్, విజయవాడ ఆదేశాల మేరకు, అనకాపల్లి జిల్లాలో 65 సంవత్సరాల పైబడిన ఒంటరి/కుటుంబ వృద్ధులు, మంచానికి పరిమితమైన వృద్ధులు, అలాగే దివ్యాంగ రైస్ కార్డు దారులకు జూలై నెల రేషన్ ముందస్తుగా వారి నివాసాలకు తక్షణ పంపిణీ చేయనున్నారు. ఈ పంపిణీ జూన్ 26 నుండి 30వ తేదీ వరకు జరుగుతుంది. ప్రతి చౌకధరల దుకాణాన్ని ఆయా గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో అనుసంధానించి ముందుగానే తగిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేషన్ డీలర్లు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయనున్నారు. అదే సమయంలో, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చౌకధరల దుకాణాలకు జూలై కోటా రేషన్ నిల్వలు మండల నిల్వల కేంద్రాల (%మీూ%) ద్వారా పంపిణీ పూర్తి చేసామని అన్నారు. పై కేటగిరీలోకి వచ్చే రైస్ కార్డు దారులు తమ ఇళ్లలోనే ఉండి, రేషన్ వస్తువులు పొందగలరని, చౌకధరల దుకాణాలకు వచ్చే అవసరం లేదని తెలియజేయడమైనది. ఇందుకు సంబంధించి రేషన్ డీలర్ల సంఘం నాయకులకు ముందుగానే సమాచారమివ్వబడి, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించామని తెలిపారు.

## లంకెలపాలెం జంక్షన్‌లో
# యాక్సిడెంట్‌కు కారణమైన లారీ డ్రైవర్ అరెస్ట్
### కోర్టులో రిమాండ్ విధించడంతో అనకాపల్లి సబ్ జైలుకు తరలింపు

**పరవాడ ,జూన్ 25, మేజర్‌న్యూస్:** లంకెలపాలెం జంక్షన్ వద్ద సోమవారం రాత్రి ఓ లారీ అధిక వేగంతో, నిర్లక్ష్యంగా నడిపిన ఫలితంగా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వాహనాలపై ఢీకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందగా, మరికొంతమంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ప్రధాన బాధ్యుడైన లారీ డ్రైవర్ లక్కిరెడ్డి కోటిరెడ్డి మట్టంపల్లి గ్రామం, సూర్యాపేట మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి చెందిన వాడు. అని ఇతనిని పరవాడ పోలీస్ విచారణ అనంతరం బుధవారం అరెస్ట్ చేసి, అనకాపల్లి కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించగా, అనంతరం సెంట్రల్ జైలుకు తరలించామని సీఐ మల్లికార్జునరావు తెలిపారు. లంకెలపాలెం బద్ద జరిగిన భారీ రోడ్డు ప్రమాదం రీత్యా పరవాడ పోలీసులు పరవాడ ప్రాంతంలో తిరుగుతున్న వాహనదారులకు ప్రత్యేక సూచనలు చేశారు. ఇకపై వాహనాల్లో ఓవర్ లోడింగ్ చేయడం నేరం. ఇది ప్రాణహానికీ కారణమవుతుంది. పరవాడ పోలీస్ వాహన తనిఖీల్లో ఓవర్ లోడింగ్ ఉన్నట్లు గుర్తించిన సందర్భంలో అపరాధ రుసుములు విధించడం జరుగుతుందనీ హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రమాదకరమైన చర్యలకు పాల్పడితే ఇటువంటి చర్యలు తీవ్రంగా తీసుకుంటాం అన్నారు.వాహనాలను సకాలంలో సరిగా మెయింటెన్ చేయాలి %-% ముఖ్యంగా బ్రేకులు, టైర్లు, లైటింగ్ వ్యవస్థలు నిబంధనల ప్రకారం ఉండాలి.నిర్లక్ష్యంగా, అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల పెద్ద ప్రమాదాలు సంభవించవచ్చు. ఇది శిక్షార్హమైన నేరం.పరవాడ పోలీస్ తరచూ తనిఖీలు నిర్వహిస్తుంది. నిబంధనలు పాటించని వాహనదారులపై కఠినంగా వ్యవహరించబడుతుంది.ప్రతి వాహన యజమాని, డ్రైవరు బాధ్యతాయుతంగా నడుచుకుని, ఇటువంటి దుర్ఘటనలకు తావు లేకుండా ఉండాలని సూచించారు.

# పేట సినిమా థియేటర్లలో దోపిడి...

**- అధిక ధరలకు టిక్కెట్ల విక్రయం.**

**- నాణ్యతలేని తిని బండారాలు అమ్మకం.**

**- పట్టించుకోని అధికారులు.**




**నరసన్నపేట, జూన్ 24, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సినిమా థియేటర్లలో జరుగుతున్న దోపిడీపై వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సౌకర్యాల కల్పన పట్ల శ్రద్ధ చూపని యాజమాన్యాలు, ప్రేక్షకుల నుండి అధిక ధరలు వసూలు చేస్తూ భారీ స్థాయిలో దోపిడీకి పాల్పడుతున్నాయని సోషల్ మీడియా వేదికగా కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జరిగిన సంఘటన తాజా ఉదాహరణగా పేర్కొనవచ్చును. టికెట్ ధర 150 రూపాయలుగా నిర్ణయించిన యాజమాన్యం, 155 రూపాయల ఫోన్ పేను వసూలు చేయడం విడ్డూరంగా ఉంది. ప్రశ్నించిన ప్రేక్షకుడికి మా యాజమాన్యం ఇలానే వసూలు చేయమని ఆదేశించారని సిబ్బంది సమాధానమిచ్చారు. సినిమా థియేటర్లలో విశ్రాంతి సమయంలో అమ్ముతున్న తిని బండారాలు కనీస నాణ్యత లేకపోవడం, అధిక ధరలకు విక్రయించడం కొన్నేలుగా కొనసాగుతుంది. వాష్ రూమ్స్ నిర్వహణలో కనీస ప్రమాణాలు పాటించడం లేదని ప్రేక్షకులు వాపోతున్నారు. సినిమా థియేటర్లను పర్యవేక్షించవలసిన అధికారులు యాజమాన్యాలతో సంబంధాలు కొనసాగిస్తూ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ప్రేక్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సినిమా థియేటర్లో తనిఖీలు నిర్వహిస్తే లోపాలు బయటపడతాయని, తినుబండారాలు అమ్మకం చేసే ప్రాంతాలలో ధరల పట్టికలు కూడా లేకపోవడం, వినియోగ రుసుము తగ్గ సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం. అధికారుల పర్యవేక్షణ లోపానికి నిదర్శనంగా వినియోగదారులు ప్రేక్షకులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు సినిమా థియేటర్లను తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నరసన్నపేట మండల కేంద్రంలో ఉన్న శ్రీదేవి థియేటర్లో సినిమా టిక్కెట్ల పేరుతో దోపిడీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని సిపిఐ పార్టీ నరసన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ కె.శ్రీనివాస్ అన్నారు. థియేటర్లో ఉన్న స్థానికులతో మాట్లాడగా అమౌంట్ ఇస్తే 150 రూపాయలని, ఫోన్ పే చేస్తే 155 అవుతుందని టికెట్లు ఇచ్చే సిబ్బంది చెప్పడం జరిగిందని అన్నారు. ఎందుకని ప్రశ్నించగా మా థియేటర్ యాజమాన్యం ఇలా చేయమని చెప్పారని, ఫోన్ పే చేయడం వలన మాకు అమౌంట్ కట్ అవుతుందని టికెట్లు ఇచ్చే సిబ్బంది చెప్పడం గమనార్హం. యాజమాన్యం ఏదైనా ఉంటే ఎంత అయితే అమౌంట్ కట్ చేస్తున్నారో ఆ అమౌంట్ కే టికెట్ ఇవ్వాలి గాని ఇలా అధికంగా వసూలు చేయడం ఎంతవరకు న్యాయమని శ్రీనివాస్ అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు, స్థానిక రెవెన్యూ సిబ్బంది థియేటర్ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# సచివాలయం ఉద్యోగులు నిరసన



**మెళియాపుట్టి, జూన్ 25, మేజర్‌న్యూస్:** గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సొంత మండలాల్లో బదిలీలు చేయాలని మెళియాపుట్టి మండలంలోని గ్రామ సచివాలయం ఉద్యోగులు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భముగా సచివాలయ ఉద్యోగస్తులు మాట్లాడుతూ... గ్రామ సచివాలయం ఉద్యోగుల బదిలీలు పారదర్శకముగా చేయాలని, సచివాలయ ఉద్యోగస్తులందరికీ న్యాయం చేయాలని కోరారు.రేషనలైజేషన్ కోసం విడుదల చేసిన జీవో నెంబర్ 5 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో ఎన్.పి.పండా కు సచివాలయ ఉద్యోగస్తులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వివిధ శాఖల సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# మేజర్ పంచాయితీ పాలనలో పదనిసలు

**- పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి**

**- పన్ను వసూలు వేగవంతం చేయాలి**

**- ఆక్రమణ పనులపై ఈవో దృష్టి సారించాలి**

**- మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు**



**నరసన్నపేట, జూన్ 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీలో గత కొన్ని నెలలుగా నెలకొన్న అనిచ్చితి వివిధ రకాల సమస్యలపై, గ్రామపంచాయతీ పాలనలో అధికారులకు పాలకవర్గానికి మధ్య ఏర్పడిన అంతరం వల్ల, శుక్రవారం ( 24వ తేదీన )జరిగిన మేజర్ పంచాయతీ పాలకవర్గ సమావేశం అర్థాంతరంగా వాయిదా పడడం, గ్రామపంచాయతీ అందించ వలసిన సేవలలో లోపాలపై మాజీ ఎ.ఓ.ఓ.ఓర్పంచ్ గొద్దు చిట్టిబాబు తనదైన శైలిలో స్పందించారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ ప్రథమ పౌరులు, వార్డు సభ్యులు గ్రామపంచాయతీ నిర్వహణలో కీలక బాధ్యతలు కలిగి ఉంటారని, ఆర్థిక పరిపుష్టి కలిగిన గ్రామపంచాయతీ తన విధులను తాను నిర్వహించుకోలేని పరిస్థితి నేడు ఏర్పడడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేజర్ పంచాయతీ జరుగుతున్న పరిణామాలపై ఆయన స్పందించారు. గత సమావేశంలో గ్రామపంచాయతీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయాలను సిబ్బంది ఎంతవరకు అమలు చేశారో సభకు తప్పనిసరిగా తెలియజేయాలి. అనంతరము ఖర్చులు ఆదాయము వివరాలు సమర్పించాలి. ఈ సమావేశపు కార్యాచరణ వివరాలతో సమావేశాన్ని మొదలుపెట్టాలి, ఇది పంచాయతీ సమావేశాల విధానము అని ఆయన అన్నారు. నరసన్నపేట మేజర్ గ్రామ పంచాయితీ జిల్లాలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడున్న ప్రజలు గ్రామపంచాయతీ సంపూర్ణ సహకారం అందిస్తారని, సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారని అన్నారు. అయితే గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పన్నులు వసూలులో కాలయాపన జరుగుతుందన్నది బహిరంగంగా కనిపిస్తున్న వాస్తవం, పన్నుల వసూలు చేసే సిబ్బంది డిమాండ్ నోటీసులు ఇవ్వడం, మార్చి 31వ తేదీలోగా ఆ ప్రాప్తికి పన్నులు వసూలు చేయడం ప్రధాన విధిగా గతంలో ఉండేది. ప్రస్తుతం సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పన్నులు వసూళ్లలో జాప్యం ఏర్పడుతుంది. కొంతమంది సిబ్బంది వ్యక్తిగత ప్రయోజనం కూడా దీనికి తోడవడం వల్ల మేజర్ పంచాయతీలో ప్రస్తుత పరిస్థితికి కారణమైందని, దీనిపై ఈవో కూడా చర్యలు చేపట్టాలని, సిబ్బందిపై నిరంతర పర్యవేక్షణ అవసరమని చిట్టిబాబు సూచించారు. పట్టణంలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణలో సమస్యలపై ఆయన స్పందిస్తూ స్వచ్ఛతాహి కార్యక్రమం ద్వారా ప్రతిరోజు టన్నుల కొద్దీ చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించే పారిశుద్ధ కార్మికులు నిరంతరము శ్రమిస్తారని, వారి శ్రమ వెలకట్టలేనిదని, కొద్దిపాటి జీతాలతో కుటుంబ పోషణ చేస్తున్న వీరికి జీతాలు చెల్లింపులో పంచాయితీ అధికారుల తీరు సరి కాదని ఆయన అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు రెగ్యులర్ ఉద్యోగులు కాదని, వీరిని ప్రతి సంవత్సరం ఒప్పంద ప్రాతిపదిక మీద తీసుకుంటారని, ఏప్రిల్ నుండి మార్చ్ వరకు వీరు తమ విధులు నిర్వహిస్తారు. మళ్లీ వీరిని రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే వీరుని రెన్యువల్ చేయడానికి జిల్లా పంచాయతీ అధికారులు మామూలు వసూలు చేస్తారు. చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ నెట్టుకొస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు నుండి కూడా ఇటువంటి ప్రక్రియ నిర్వహించడం దురదృష్టముగా ఆయన అభివర్ణించారు. ఈ ప్రక్రియతో గత నాలుగు సంవత్సరాలు వారి జీతాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా గ్రామపంచాయతీ పెద్దలు కొనసాగించారు. ఈ సంవత్సరం అనివార్య కారణాలవల్ల రెన్యువల్ ప్రక్రియ ఆగిపోయింది. గత మూడు నెలల నుండి జీతాలు చెల్లించకపోవడం జరిగింది. దాంతో వారికి గ్రామపంచాయతీ జీతాలు అందించడంలో ప్రతి స్తంభన ఏర్పడింది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పెద్దలు, సర్పంచ్, ఉప సర్పంచ్ అనుభవజ్ఞులైన వార్డు మెంబర్లు, అధికారులు పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను చెల్లించేందుకు తగిన కార్యాచరణ చేపట్టాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఆక్రమణలపై చిట్టిబాబు మాట్లాడుతూ గతంలో రెవెన్యూ అధికారులు గ్రామపంచాయతీ పరిధిలోని 55 ఆక్రమణలు గుర్తించి వారికి నోటీసులు అందజేశారని, అటువంటివారికి వేరే పేర్లతో గ్రామపంచాయతీ ఇంటి పన్ను రశీదులు కల్పించి వారిని ఆదుకునే ప్రక్రియ చేయడం క్షమించరాని నేరంగా పరిగణించవచ్చని అన్నారు. రెవెన్యూ రికార్డులో ఒక ఆక్రమణదారు పేరు ఉండగా ఇంటి పన్ను రసీదు అనుభవదారుని పేరుతో ఇచ్చే ప్రక్రియ చేశారు. ఆక్రమణ పన్నులు మాత్రమే విధించవలసిన వీటిపై శాశ్వత పన్ను విధించే అధికారం గ్రామపంచాయతీకి లేదని దీనిపై ఈవో చర్యలు తీసుకోవాలని, సిబ్బందిపై అజమాయిషి వహించి, పన్నులు వసూలు, గ్రామపంచాయతీ రోజు వారి కార్యకలాపాలపై ముఖ్య కార్య నిర్వహణ అధికారి ప్రత్యేక దృష్టి సారించాలని, 60 సంవత్సరాలు దాటిన సిబ్బందిని తొలగించి నూతన సిబ్బందిని నియమించుకోవాలి, మిగిలిన ఆరు నెలల కాలానికి వార్డు సభ్యులు, సర్పంచ్ సంయుక్త కార్యాచరణతో పార్టీలకు అతీతంగా మేజర్ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని చిట్టిబాబు సూచించారు.

# పంచాయతీ ఆధ్వర్యంలో మెగా దంత వైద్య శిబిరం



**నరసన్నపేట, జూన్ 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయితీ ఆధ్వర్యంలో సాయి డెంటల్ కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులతో మెగా ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాదిమంది రోగులు దంత సమస్యలను వైద్యులు పరీక్షించారు. ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూరల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, వార్డు సభ్యులు రఘుపాత్రుని శ్రీధర్, బంకుపల్లి లోకనాథ్ శర్మ, బోయిన సతీష్, ఈవో పల్లి ద్రాక్షాయిని, గ్రామ పంచాయతీ సిబ్బంది సాయి డెంటల్ కళాశాల వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలో ప్రతిభ చూపిన గీతిక..

**- కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం..**



**నరసన్నపేట, జూన్ 25, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణానికి చెందిన వైశ్యరాజు వెంకట అమ్మన్న రాజు కుమార్తె వైశ్యరాజు గీతిక ఇటీవల విడుదలైన నీట్-2025 ఫలితాలలో "527" మార్కులు సాధించి ప్రతిభ చాటిన సందర్భంగా పట్టణ కళింగ వైశ్య సంఘం తరుపున అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి విద్యలతో వైద్య వృత్తిని స్వీకరించి నరసన్నపేట పట్టణానికి సేవలందించి కీర్తిప్రతిష్టలు ఇనుమడింప చేయాలని వయసు సంఘ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఊన్న వెంకటేశ్వరరావు, కార్యదర్శి జామి వెంకటరావు, కోశాధికారి పొట్నూరు రమేష్, గౌరవ అధ్యక్షులు తంగుడు జోగారావు, ఉన్న రంగనాథ్, వైశ్యరాజు కేశవరాజు, పొట్నూరు పృథ్వి, వారణాసి బుజ్జి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు భరోసా



**ఆమదాలవలస, జూన్ 25, మేజర్‌న్యూస్:** పేదలను ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఆసరాగా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో వివిధ వార్డుల్లో ఉన్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా కల్పిస్తుంది అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలను పరామర్శించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఒకటవ వార్డు మెట్ల గీతాకుమారి 70,000 రూపాయలు, 16వ వార్డుకు చెందిన సింహాద్రి అరుణ కుమారి 2,60,000 రూపాయలు, 17వ వార్డుకు చెందిన బాగాది భాస్కర్ చంద్ర 1,21,000 రూపాయలు, 15వ వార్డుకు చెందిన అన్నెపు సురేష్ బాబు 67,000 రూపాయలు, బొౖర యమునావతి 1,02,000 రూపాయలు,పెద్ది మాలతీ భాయ్ 63,000 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ లో కాగ్నిజెంట్ నూతన క్యాంపస్



**విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్:** సాంకేతికత, వృత్తిపరమైన సేవలలో అగ్రగామిగా పేరు తెచ్చుకున్న కాగ్నిజెంట్ విశాఖపట్నం లో ఒక స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ క్యాంపస్ ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కాగ్నిజెంట్ డైరెక్టర్ రవి కుమార్. ఎస్ మాట్లాడుతూ ప్రతిపాదిత కాగ్నిజెంట్ క్యాంపస్ కి రాష్ట్ర ప్రభుత్వము కాపులుప్పాడ ఐటి హిల్స్ లోని 22 ఎకరాలు కేటాయించిందన్నారు. రూ. 1,583 కోట్ల పెట్టుబడితో ఈ క్యాంపస్ మూడు దశలలో అభివృద్ధి చేయబడుతుందన్నారు. ఇక్కడ 8 వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని, ఇది ఏఐ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తన క్లయింట్స్ కోసం డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ డెలివరీలో కాగ్నిజెంట్ యొక్క ఆధునిక సామర్థ్యాలను పెంచుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను ప్రధాన ప్రపంచ సంస్థలకు గమ్యస్థానముగా చేయాలనే తమ విజన్ కు తగినట్లు ఈ క్యాంపస్ పనిచేయాలని ఐటి, ఎలెక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తమ కు సూచించినట్టు చెప్పారు. కాగ్నిజెంట్ ఉనికి, భవిష్యత్ శ్రామికశక్తికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను పెంచుతూ ఈ ప్రాంతపు డిజిటల్ ఆర్థి కవ్యవస్థ వేగవంతం చేస్తుందని అన్నారు. స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, వ్యాపా రాన్ని సులభతరం చేయడం అభ్యుదయ పాలసీ సహకారం ద్వారా ఐటి, ఐటి ఈఎస్ రంగాలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించుటకు టాము కట్టుబడి ఉన్నామన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ 2029 ప్రారం భము లో క్యాంపస్ యొక్క మొదటి దశ పూర్తి అయ్యే వరకు ఒక తాత్కాలిక సదు పాయము నుండి 800 మంది అసోసియేట్స్ కొరకు సీటింగ్ సామర్థ్యము తో 2026 ప్రారంభము నుండి కార్యకలాపాలు ప్రారంభిస్తుందని అన్నారు.

## ఆకర్షణీయంగా మారిన మనీ మార్కెట్ ఫండ్లు: టాటా ఏఎంసి



**విశాఖపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్:** వడ్డీ రేట్లు తగ్గుతున్న క్రమంలో, రాబడి, భద్రత మరియు లిక్విడిటీ (ద్రవ్యత)ను సమతుల్యం చేసుకోవాలనుకునే పెట్టుబడిదారులకు మనీ మార్కెట్ ఫండ్లు ఆకర్షణీయమైన ఎంపికగా మారుతున్నాయి. స్వల్పకా లిక , అధిక-నాణ్యత గల హోల్డింగ్‌లకు పేరుగాంచిన ఈ నిధులు, తగ్గుతున్న వడ్డీ రేటు వాతావరణంలో ప్రయోజనం పొందేందుకు తోడ్పడనున్నాయి. ఈ నెల ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ ) తన ద్రవ్య పరపతి విధాన సమీక్షలో భాగంగా వడ్డీ రేట్ల సడలింపును ప్రకటించింది, రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.5 శాతం కి తగ్గించింది. ఆశ్చర్యకరమైన చర్యగా, ద్రవ్యతను పెంచడానికి మరియు క్రెడిట్ వృద్ధిని ప్రేరేపించడానికి ఇది నగదు నిల్వ నిష్పత్తిని 100 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ప్రతిస్పందనగా డిపాజిట్ రేట్లు కూడా క్షీణించటంతో, స్వల్పకాలిక మిగులు నగదును నిల్వ చేయడానికి మనీ మార్కెట్ ఫండ్‌లు సాంప్రదాయ ఫిక్స్ డ్ డిపాజిట్లకు ప్రత్యామ్నాయాన్ని అందిస్తున్నాయి. "మనం ఫ్రంట్ లోడెడ్ పాలసీ సడలింపు దశలోకి అడుగుపెడుతున్నందున, మనీ మార్కెట్ ఫండ్‌లు పెట్టుబడిదారులకు ఒక స్మార్ట్ కేటాయింపు ఎంపికను అందిస్తున్నాయి. రెపో రేటు ఇప్పుడు 5.5 శాతం వద్ద ఉండటంతో, పెట్టుబడిదారులు మనీ మార్కెట్ ఫండ్‌లలో రెపో కంటే అదనంగా 50%-75% బేసిస్ పాయింట్లను సంపాదించవచ్చు, అదే సమయంలో లిక్విడిటీని కొనసాగిస్తూ , అనిశ్చితిని పరిమితం చేసుకోవచ్చు " అని టాటా అసెట్ మేనేజ్‌మెంట్, ఫిక్స్‌డ్ అసెట్ డిప్యూటీ హెడ్ అమిత్ సోమానీ అన్నారు. మనీ మార్కెట్ ఫండ్‌లు ట్రెజరీ బిల్లులు, వాణిజ్య పత్రాలు మరియు డిపాజిట్ సర్టిఫికెట్లు వంటి సాధనాలలో పెట్టుబడి పెడతాయి, ఇవి స్థిరత్వం మరియు రాబడి మధ్య సమతుల్యతను అందిస్తాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా వెల్లడించే దాని ప్రకారం, ఈ విభాగం ఏప్రిల్ మరియు మే 2025లో రూ. 42,730 కోట్ల సంచిత నగదు ప్రవాహాన్ని అందుకుంది. ఈ ధోరణిని ప్రతిబింబిస్తూ, టాటా మనీ మార్కెట్ ఫండ్ గత రెండు నెలల్లో విశాఖపట్నం నుండి రూ. 23 కోట్ల నగదు ప్రవాహాన్ని నమోదు చేసింది. ఇది ఆర్థిక సంవత్సరం 2024లో రూ. 36.30 కోట్ల నుండి ఆర్థిక సంవత్సరం 2025లో రూ. 130.2 కోట్లకు పెరిగింది, ఇది ఫండ్ నిర్వహణలో ఉన్న ఆస్తులలో రూ. 30,000 కోట్ల మైలురాయికి దోహదపడింది. టాటా మనీ మార్కెట్ ఫండ్ యొక్క పనితీరు క్రమశిక్షణ వ్యవధి నిర్వహణ మరియు అధిక-క్రెడిట్ నాణ్యత జారీదారులపై దృష్టి పెట్టడంపై ఆధారపడి ఉంటుంది.

## వేతనాలు ఇవ్వండి మహాప్రభో



**రావికమతం, జూన్ 25, మేజర్‌న్యూస్:** గడచిన ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వక అర్ధకలితో అలమటి స్తున్నామని గుడ్డిప గ్రామ గ్రీన్ అంబాసిడర్లు మండల పరిషత్ ఈవో పి ఆర్ డి స్వామి వద్ద మొరపెట్టుకున్నారు. గ్రామంలో బుధవారం నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కార్మికులు తమకు వేతనాలు మంజూరు చేయాలని కోరారు. రికార్డులు పరిశీలించి వేతనాలు ఆలస్యానికి గల కారణాలను తెలుసుకొని తగు చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. అనంతరం పరిస్థితి కార్మికులతో ఆయన మాట్లాడారు. గ్రామ వీధులను శు భ్రం చేసి సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రానికి మాత్రమే తరలించాలని ఆదేశించారు. తడి పొడి చెత్తను వేరుచేసి సంపద కేంద్రనికి తరలించాలని సూచించారు ప్లాస్టిక్ వ్యర్థాలును , ఎలక్ట్రానిక్ వ్యర్థాలను కూడా వేరు చేసి భద్రపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్లో కీలక విభాగాలను ప్రైవేటు పరం చేయడం తగదు



**గాజువాక, జూన్ 25, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో 1595 వ రోజు బుధవారం జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో స్టీల్ సిఐటియు కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు. వీరిని ఉద్దేశించి జిల్లా సిఐటియు అధ్యక్షులు కె ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లో రెండు కీలక విభాగాలను ప్రభుత్వ ఆదేశాలతో స్టీల్ యాజమాన్యం ప్రైవేటు వారికి అప్పగించడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ విభాగాలను ప్రైవేటు కి అప్పగించడం ద్వారా స్టీల్ ఉత్పత్తికి తీవ్ర అంతరాయంతో పాటు ఖర్చు కూడా అధికమై తీవ్ర నష్టాలకు దారితీస్తుందని ఆయన వివరించారు. స్టీల్ ప్లాంటును రక్షిస్తామని గద్దెనెక్కిన పాలకులు దానిని విస్మరించి సహకరిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. శాంతియుతంగా తమ నిరసనను గడచిన నాలుగు సంవత్సరాలుగా చేస్తున్న కార్మికులపై తీవ్ర నిర్బంధాన్ని అదేవిధంగా ఆంక్షలు విధించడం సమంజసం కాదని ఆయన అన్నారు. ఈ సమయంలో ఎటువంటి ఉత్పత్తి అంతరాయాలను గాని శాంతి భద్రతల సమస్యను గానీ స్టీల్ కార్మిక వర్గం చేయలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ నిరసన దీక్షలను కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేస్తున్నామని దీనిలో రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి, రాష్ట్ర అభివృద్ధి ఇమిడి ఉన్నాయని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఈ పోరాటానికి మద్దతు ఇస్తామని స్పష్టం చేసిన నేటి పాలకులు ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా సిఐటియు నాయకులు ఎం రామారావు మాట్లాడుతూ ప్లాంట్ లోని సెంటర్ ప్లాంట్ ద్వారా స్టీల్ ఉత్పత్తికి అవసరమైన సెంటర్ అందిస్తారని ఆయన అన్నారు. దీని స్థానంలో పైలెట్స్ ద్వారా స్టీల్ ఉత్పత్తి జరిగితే సుమారు 4000 నుంచి 6000 వరకు అధిక భారం పడుతుందని ఆయన వివరించారు. బ్లాస్ట్ ఫర్నెస్-3 ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న స్టీల్ సహాయ కార్యదర్శి స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సమస్యలపై అటు యాజమాన్యంతోను కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహించి తగిన పరిష్కారాలను సూచించడం గత నుంచి వస్తున్న సాంప్రదాయమని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ నేడు స్టీల్ యాజమాన్యం గాని స్టీల్ మంత్రిత్వ శాఖ గాని అటువంటి చర్చలను గాని జరపకుండా ఏకపక్ష నిర్ణయాలతో స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి విఘాతం కలిగిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. స్టీల్ సహాయ కార్యదర్శి ఆ దిశగా ఆలోచించి సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు యు వెంకటేశ్వర్లు, కె సత్యనారాయణ, పుల్లారావు, డి ఎస్ ఆర్ సి మూర్తి, జగ్గారావు, ఆర్ వెంకటరావు, సంతోష్ కుమార్ రాజు తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నూతన కమీషనర్ ప్రత్యేక చొరవ చూపాలి



**పెదగంట్యాడ, జూన్ 25, మేజర్‌న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి జీవీఎంసీ నూతన కమీషనర్ గా భాధ్యతలను స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ కేతన్ గార్గ్ ప్రత్యేక చొరవను తీసుకుని సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చేయూతను అందిస్తూ..గత కమీషనర్ లో వలే మంచి పేరు ప్రఖ్యాతలను సముపార్జించుకోవాలని మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)75వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పులి లక్ష్మీబాయి రమణారెడ్డి ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. మహా విశాఖ నగరంలో ఉన్న జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన కేతన్ గార్గ్ ను జీవీఎంసీ 75వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పులి లక్ష్మిబాయి రమణారెడ్డి ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ,జ్ఞాపిక,పూలబొకేలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు,శుభాకాంక్షలను తెలియజేశారు,ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని వార్డులో నెలకొన్న పలు సమస్యలను కమీషనర్ కేతన్ గార్గ్ కు వివరించారు,అందులో ముఖ్యంగా వార్డు పరిధిలో ఉన్న పెదగంట్యాడ శ్మశాన వాటికను పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని,నెల్లిముక్కు గ్రామంలో ఉన్న జీవీఎంసీ క్రీడా మైదానం అభివృద్ధికి అవసరమయిన మరిన్ని నిధులను కేటాయించాలని,వార్డులో ఉన్న అసంపూర్ణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వినతిపత్రాన్ని అందచేశారు,దీనిపై తక్షణమే స్పందించిన కమీషనర్ మీరు చెప్పిన సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేసి..వాటిని అనతికాలంలోనే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ అభినందన వేడుకలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం టీడీపీ ఉపాధ్యక్షులు,ఉక్కు ఫ్యాక్టరీ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి,దొమ్మేటి సోమునాయుడు,కాకినాడ అప్పలరాజు,టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గంటా వ్యాఖ్యలు అప్రస్తుతం

### జగన్‌ను బహిష్కరించాలన్న మాట దారుణం



**భీమునిపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్:** వాగ్దానాలు నిలబెట్టుకోలేక జగన్‌పై రాజకీయ దాడులు చేస్తున్న కూటమి ప్రభుత్వం అని ఆరోపణ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాజకీ యంగా బహిష్కరిం చాలన్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు వ్యాఖ్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. గంటా శ్రీనివాసరావు మాటలు బాధ్యతారాహిత్యం గలవిగా, అసంబద్ధంగా ఉన్నాయి. మంత్రి పదవి రాకపోవడంతో సీఎం చంద్రబాబుని, నారా లోకేష్‌ను మెప్పించేందుకు జగన్‌పై విమర్శలు చేయడం సరికాదు అని ఆయన అన్నారు. జగన్‌పై విమర్శలకు బలమైవిటి జగన్‌ను విమర్శించడం ముమ్మాటికీ ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిని దాచిపెట్టేందుకు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ అంటూ బింగి పైరయ్యారు. తల్లికి వందనం పూర్తిగా అమలు కాలేదని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి, మహిళా రక్షణ, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు వంటివి సాధించలేదని ప్రశ్నించడం తప్పా అని ఆయన నిలదీశారు. ప్రస్తుతం ప్రభుత్వమే నైతికంగా బహిష్కారానికి అర్హం చందనోత్సవంలో 7 మంది మరణించినప్పుడు గంటాను అరెస్ట్ చేశారా తిరుపతిలో ఐదుగురు మరణించేసరికి చంద్రబాబును అడిగారా అలహాబాద్ విమాన ప్రమాదంలో రామ్మోహన్ నాయుడును ప్రశ్నించారా అంటూ బింగి హరికిరణ్ రెడ్డి ఎదురుదాడికి దిగారు. ఇలాంటి వైఖరి కేవలం ప్రజల దృష్టిని మళ్లించేందుకు చేస్తోందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమై రాజకీయ ప్రత్యర్థులపై బాహాట విమర్శలకు దిగుతుందన్నారు.

## ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని చెట్లు తొలగించడం దారుణం



**డుంబ్రిగుడ, జూన్ 25, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని తీర్మానం లేకుండా అక్రమంగా చెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూకిలోగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ సభ్యులు బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ టి. సూర్యనారాయణ, వైస్ చైర్మన్ కె. అప్పలనాయుడులు మాట్లాడుతూ కిలోగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కొన్ని దశాబ్దాలుగా ఉన్న నీలగిరి సిల్వర్ చెట్లు అక్రమంగా తొలగించడం పై పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్తులు తీవ్రంగా ఖండించడం అయిందన్నారు. విద్యా కమిటీ తీర్మానం లేకుండా, గ్రామసభ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని ఏకపక్షంగా చెట్లు తొలగించడం చాలా దారుణం అన్నారు. తీర్మానం చేయకుండా చెట్లు తొలగించిన వారిపై చట్టరీత్యచర్యలు తీసుకోవాలని, తొలగించిన చెట్లకు నష్టపరిహారం చెల్లించాలని పాఠశాల విద్యా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ సభ్యులు గౌరమ్మ, సుశీల, మొత్తి, మజ్జి, ఝాన్సీ రాణి, పరశురాం, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



**చింతపల్లి, జూన్ 25, మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్థానిక ఎస్ ఐ వెంకటేశ్వరరావు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్, చింతపల్లి ఏఎస్పి నవ జ్యోతి మిశ్రా ఆదేశాలతో చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు సూచనలతో ఎస్ ఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యం లో మండల కేంద్రమైన చింతపల్లి లోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ వసతి గృహ పాఠశాల(1) విద్యార్థు లకు వాలీబాల్ కిట్లను బుధవారం ఆయన అంద జేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు క్రీడలు పట్ల ఆసక్తి పెంచుకొని, క్రీడా నైపుణ్యతను కనబర చాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయన్నారు. తద్వారా శరీర దృఢత్వం, క్రీడల ద్వారా గుర్తింపుతో పాటు క్రీడల ద్వారా సంపాదించిన ధ్రువీ కరణ పత్రాల వలన క్రీడా కోటాలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఈ మేరకు విద్యతో పాటు క్రీడా నైపుణ్యతను పెంచుకొని, చదువుతున్న పాఠశాలలకు, పాఠాలు బోధించిన గురువు లకు, కన్న తల్లి దండ్రులకు గుర్తింపు తీసుకు వచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాగిన రామరాజు పడాల్, పాఠశాల ఉపాధ్యాయులతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిగతంగా మరో 10లక్షలు ఇవ్వాలని ఒత్తిడి

### హేచరీ యజమాని సుధాకరరెడ్డి వెల్లడి

### ప్రజలను రెచ్చగొట్టి ఆందోళనలు



**మెంటాడ, జూన్ 25, మేజార్‌న్యూస్:** మండలంలోని జయతి పంచాయతీ బిరసాడవలస వద్దనున్న విజయనగర్ హేచరీ పేరుతో నడుస్తున్న తన కోళ్లఫారానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న ఒక పార్టీ యువ నాయకుడు తనపై బెదిరింపులకు పాల్పడి వ్యక్తిగతంగా పది లక్షల రూపాయల లంచంతోపాటు, పార్టీఫండ్ గా మరో పాతికలక్షల రూపాయిలు డిమాండ్ చేశారని, ఇవ్వనన్నాననే ఉక్రోషంతో కోళ్లఫారంపై దుష్ప్రచారం చేస్తూ ఆందోళనలు చేయిస్తున్నారని దాని యజమాని సుధాకరరెడ్డి ఆరోపించారు. కోళ్ళు ఫారం ఎత్తివేయాలని భాధిత వర్గం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కొనసాగుతుంది. ఆ నాయకుడు కూటమి భాగస్వామ్యపార్టీకి చెంది ఈ ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తి అని,అమాయక గిరిజనులను మభ్యపెడుతున్నారని విలేకరులకు తెలిపారు. దీనికి సంబంధించిన అన్ని ఆధారాలు తనవద్ద ఉన్నాయని, అవసరమైనప్పుడు కచ్చితంగా బైటపెడతానని స్పష్టం చేశారు. బుధవారం కోళ్లఫారం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2017లో పంచాయతీ అనుమతి, డీఎంహెచ్ఓ అనుమతులు పొందాకే, 2018నుంచి హేచరీని నడుపుతున్నట్టు చెప్పారు. ఈ ఎనిమిదేళ్లలో లేనటువంటి కొత్త సమస్యలను పుట్టించి తప్పుడు ప్రచారంతో అమాయక ప్రజలను రెచ్చగొట్టి, ఆందోళనలకు ఉసిగొల్పి అలజడిని సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. లక్షలోపు కోళ్లతో ఏర్పాటు చేసుకొనే కోళ్లఫారాలకు పొల్యూషన్ కంట్రోల్ అనుమతి అవసరం లేదన్న కేంద్రం నిబంధనలున్నాయని చెప్పారు. గత ఎనిమిదేళ్లలో హేచరీ కెపాసిటీని పెంచనందున పొల్యూషన్ పర్మిషన్ అవసరం ఏర్పడలేదని పేర్కొన్నారు. ఐనప్పటికీ, ఏదో జరిగిపోతున్నదంటూ ఆ యువ నాయకుడు పొల్యూషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో వారినుంచి ఈనెల 23న తనకు నోటీసు అందిందని, 8రోజుల వ్యవధి ఇచ్చారని, ఇప్పటికే దాదాపు 90 శాతం పొల్యూషన్ పనులు పూర్తిచేసామని సుధాకరరెడ్డి తెలిపారు. నోటీసుకు బదులు ఇస్తున్నామని,అందులో తమ సమస్య పొందుపరుస్తామన్నారు. దీనికి సంబంధించిన అన్ని ఆధారాలు తనవద్ద ఉన్నాయని, అవసరమైనప్పుడు కచ్చితంగా బైటపెడతానని స్పష్టం చేశారు. కోళ్లఫారం వల్ల ఎవరికీ ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కాలేదని అన్నారు. బిరసాడవలస ప్రజల మంచితనాన్ని ఆ నాయకుడు స్వార్ధానికి వాడుకుంటున్నాడని ఆయన పేర్కొన్నారు. తామంతా ఒక కుటుంబంలా ఉంటామని, అటువంటి వారిని ఆ నాయకుడు తన స్వార్ధానికి వాడుకొంటున్నారని వ్యాఖ్యానించారు. ఎనిమిదేళ్లుగా నడుస్తున్న కోళ్లఫారంవల్ల లేని సమస్యలను కొత్తగా కల్పించి తప్పుడు ప్రచారం చేయడంలో ఆ నాయకుడి అంతరార్ధాన్ని ప్రజలు గ్రహించాలని సుధాకరరెడ్డి కోరారు.ఐతే ఇన్నేళ్లుగా పనిచేస్తున్నా తమకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాలేదని కూల్లీలు,సూపర్ వైజర్ కు చెప్పారు.కోళ్ళు ఫారం మూసివేస్తే సుమారు 120 కుటుంబాలు రోడ్డున పడతాయని,తమ సమస్యలు అర్థం చేసుకోవాలని అంటూనే,తమ కుటుంబాలను ఆదుకోవడానికి పనికి వస్తున్నామని,తమను ఆందోళన కారులు కొందరు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని విలేకరుల ముందు వాపోయారు.

## సెలవు దినాల్లో ప్రైవేట్ పాఠశాలలు తెరిస్తే తప్పేంటి

### ప్రేవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఏంఈఓ..!

**మెరకముడిదాం జూన్ 25 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండలంలో ఎం ఈ ఓ చంద్ర శేఖర్ వ్యవహార శైలి ఇప్పుడు చర్చనీయాంశం అయింది. పాఠశాలల పర్యవేక్షణ కు వెళ్లకుండా డుమ్మా కొడుతున్నారన్న ఆరోపణలు ఆయనపై కోకొల్లలు. కబుర్ల తో కాలయాపన చేస్తూ,సమస్యలపై ఆయన ఏనాడూ స్పందించరని విమర్శలు ఒక పక్క ఉండగా, తాజాగా ఇప్పుడు ప్రభుత్వ శలవు దినాల్లో ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకుంటున్న వైనంపై మండల విద్యాశాఖ అధికారి ఎం. చంద్రశేఖర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. శలవు దినాల్లో పాఠశాలలు తెరుచుకుంటే తప్పేంటని "మేజర్ న్యూస్" విలేకరి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి ఎం ఈ ఓ వత్తాసు పలకడంపై, కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు ఇటీవల ఎంఈఓ కు పలుమార్లు ఈ విషయమై ఫిర్యాదు చేసారు. పాఠశాలలు తెరుచుకుంటే చర్యలు ఎందుకు తీసుకోరని ఎంఈఓ ను ప్రశ్నించడం జరిగింది. శలవు దినాల్లో పాఠశాలలో తెరచుకుంటే మీకేంటి సంబంధం అని ప్రశ్నించిన వారిపై ఎం ఈ ఓ ఘాటైన వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.. దీంతో కొన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలతో ఎంఈఓ చంద్రశేఖర్ లాలూచీ పడినట్లు తేటతెల్లమయింది. పలు పత్రికల్లో ఈ నెల 22న శలవు దినాల్లో పాఠశాలలు తెరుస్తున్నట్లు పలు వార్తలు ప్రచురితమయ్యాయి. విద్య హక్కు చట్టం ప్రకారం, ప్రభుత్వ పాఠశాలలు గాని, ప్రైవేటు పాఠశాలలు గాని శలవు దినాలలో తెరవకూడదని ప్రభుత్వ ఆదేశాలున్నా వారిపై ఎం ఈ ఓ చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. "కంచె చేను మేసిన చందాన" అక్రమాలు అరికట్టాల్సిన అధికారే అలాంటి సంఘటనలును ప్రోత్సహించడం శోచనీయం. శలవు దినాలలో పాఠశాలలు తెరవకుండా నిలువరించాల్సిన మండల విద్యాశాఖ అధికారి పైన ఎంతైనా ఉంది.

### ఎంఈఓ చంద్ర శేఖర్ స్పందన

శలవు దినాలలో పాఠశాలలు తెరచుకున్న విషయం పై మండల విద్యా శాఖాధికారి చంద్ర శేఖర్ ను వివరణ అడుగగా శలవు దినాలలో పాఠశాలలు తెరుచుకుంటే ఏంటి తప్పని అన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందుల కొరకు శలవు దినాలలో కొన్ని పాఠశాలలు తెరుచు కోవడంలో తప్పు లేదని అన్నారు. ఈ విషయమై రాద్ధాంతం చేయొద్దని తనను ప్రశ్నించిన విలేకరి సమాధానం ఇచ్చారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**మెలియాపుట్టి, జూన్ 25, మేజర్‌న్యూస్:** పాతపట్నం నుంచి మెలియపుట్టి విద్యుత్ ఉపకేంద్రం నకు విద్యుత్ సరఫరా చేసే 33kv విద్యుత్ లైన్ల లో మరమ్మత్తులు మరియు తిడ్డిమి గ్రామం వద్ద ఆర్.డి.ఎస్ పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 8గం నుండి మధ్యాన్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు టెక్కలి విద్యుత్ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెలియాపుట్టి,పెద్దపద్మపురం, సిరియకండి సుందరాడ, మకనపల్లి,గొడ్డ పడ్డ, కోసమాల, వసుందర, లింగుపురం, బందపల్లి , చాపర జాడుపల్లి, పెద్దమడి,చీపురుపల్లి దాసుపురం, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నెహ్రూ యువ కేంద్రం వద్ద 27న ఉద్యోగ మేళ

**శ్రీకాకుళం, జూన్ 25, మేజర్‌న్యూస్:** ఈ నెల 27వ తేదీన నెహ్రూ యువ కేంద్రం, ఆర్.టి.సి.కాంప్లెక్స్ బ్యాక్ సైడ్ లో ఉద్యోగ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. సుధ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వరుణ్ మోటార్స్ లో రేలాషన్ షిప్ మేనేజర్లు ఉద్యోగానికి ఏదైనా డిగ్రీ ఉండి 21 నుండి 35 వయస్సు కలిగి ఉండాలన్నారు. ఖాళీలు 25 ఉన్నాయని, ఈ ఉద్యోగాలకు పురుషులు మాత్రమే అర్హులని, నెలకు జీతం రూ.16,500/-లు ఉంటుందని, జీతంతో పాటు (ఇన్సెంటివ్), 2 వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. శ్రీకాకుళం, పలాస, సోంపేట, టెక్కలి, రాజాం, పాతపట్నం, పాలకొండ ప్రాంతాల్లో పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతలు/ఉద్యోగ అనుభవ వివరములను WWW.NCS.GOV.INవెబ్ సైట్ లో నమోదు చేసుకొని హాజరు కాగలరని ఆ ప్రకటనలో కోరారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు జూన్, 27వ తేదీన ఉదయం 10.00 గంటలకు నెహ్రు యువ కేంద్రం, ఆర్.టి.సి. కాంప్లెక్స్ బ్యాక్ సైడ్, శ్రీకాకుళం వద్దకు తమ బయోడేటా, సర్టిఫికేట్లు, ఆధార్ కార్డ్ తీసుకొని హాజరుకాగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమన్వయ కర్తలతో వైయస్ జగన్‌ని కలిసిన కేకే రాజు



**అక్కయ్యపాలెం, జూన్ 25, మేజర్‌న్యూస్:** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని అనంతరం విశాఖ పట్నం జిల్లా నియోజక వర్గ సమన్వయకర్తలుతో కలిసి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకం గా కలిసిన విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఈసమా వేశంలో సమన్వయకర్తలు చిన్న శ్రీను,వాసుపల్లి గణేష్ కుమార్ ,మళ్ళ విజయప్రసాద్,తిప్పల దేవన్ రెడ్డి,మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## కాలభైరవ స్వామికి అమావాస్య సందర్భంగా అభిషేకం, ప్రత్యేక పూజలు



**గాజువాక, జూన్ 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ ప్రాంతంలో ఉన్న గరుడాద్రి కొండపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్య పురస్కరించుకొని ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్యంలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కాలభైరవ స్వామికి అభిషేకాలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. కాలభైరవ స్వామికి ఎంతో ఇష్టమైన రోజు అమావాస్యని చెప్పేరు. అమావాస్య ఎంతో శక్తివంత మైనదిగా మన పెద్దలు చెబుతారని అన్నారు. ఇంతటి శక్తివంతమైన ప్రాముఖ్యత కలిగిన అమావాస్యలో కాలభైరవ స్వామిని దర్శించుకుని పూజిస్తే అనుకున్న కోరికలు తీరుతాయని ప్రజల విశ్వసిస్తారు అన్నారు. అనంతరం పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ యొక్క పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారద్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో కొవిరి జానకి, దేవి టీచర్, పద్మ, హిమజ,అనిత, చాముండేశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పీజీ ఈసెట్‌లో సత్తా చాటిన సాయి ఈశ్వర్

**- రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు సాధించడం పట్ల పలువురు హర్షం**

**- 7వ ర్యాంకు సాధించిన వేచలం విద్యార్థి నీరజ**




**దేవరాపల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్:** ఏపీ పీజీ ఈసెట్ లో మండల కేంద్రం దేవరాపల్లిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సబ్బవరపు సాయి ఈశ్వర్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో 65 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు సాధించాడు. సాయి ఈశ్వర్ తండ్రి రాజాబాబు ఆర్ఎంపీ గా వైద్య సేవలు అందిస్తున్నాడు. తల్లి అచ్చియ్యమ్మ గృహిణి. ర్యాంకు సాధించిన సందర్భంగా సాయి ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఉన్నత స్థానంలో స్థిరపడడమే తన ఆశయమన్నాడు. సాయి ఈశ్వర్ ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులతో పాటు మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ప్రతినిధులు, స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఇదే మండలం వేచలం గ్రామానికి చెందిన బి. నీరజ మెటలర్జీ విభాగంలో 66 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఏడవ ర్యాంకు సాధించింది. ఆమె తండ్రి అక్కం నాయుడు మృతిచెందగా తల్లి కుమారి వ్యవసాయం చేస్తూ ఇద్దరు కూతుర్లకు ఉన్నత చదువులు చెప్పిస్తుంది. పెద్ద కుమార్తె దివ్య హైదరాబాదులో మార్కెటింగ్ లో ఉద్యోగం చేస్తుండగా చిన్న కుమార్తె నీరజ బీటెక్ పూర్తి చేసి ఏపీ పీజీ ఈసెట్ రాసింది. ఏడవ ర్యాంకు సాధించిన నీరజ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం సాధించి తమ కోసం అహర్నిశలు కష్టపడుతున్న తల్లికి తోడుగా నిలవాలని ఆశిస్తుంది. నీరజ రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల ఆ గ్రామ ప్రజలు అభినందించారు.

## ట్రిపుల్ ఐటి కి అర్హత సాధించిన విద్యార్థులను అభినందించిన స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్:** ట్రిపుల్ ఐటీ (ఆర్ జి యు కె టి )లో ఎంపికైన నర్సీపట్నం మండలంలోని ప్రభు త్వ పాఠశాలల విద్యార్థులకు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుకున్న మొత్తం 21 మంది పదవ తరగతి విద్యార్థులు ప్రతిభ కనబరచి ట్రిపుల్ ఐటీ లో ప్రవేశానికి అర్హత సాధించడం గర్వకార ణమని ఆయన పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో జన్మించి ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుకుని అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఈ విద్యార్థులు, కృషి చేస్తే ఏ శిఖరానికైనా చేరుకోవచ్చని నిరూపించారని స్పీకర్ అయ్యన్న పాత్రు డు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభావంతులైన విద్యార్థు లు మరింత ఉన్నత చదువులు పూర్తి చేసి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

## కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**నర్సీపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్:** పెద్ద బొడ్డేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ నియంత్రణలోని శారదా నగర్ 11కే వీ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ జంగిల్ క్లియరెన్స్ కారణంగా ఈ నెల 27న శుక్రవారం నర్సీపట్నం లోని కొన్ని ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, నర్సీపట్నం ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వి ఎన్ ఎం అప్పారావు తెలిపారు. టౌన్ 1ఫీడర్ పరిధిలోని పెద్దమదుం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ మద్య ఉన్న ఏరియాలోను, శారదా నగర్ 11కేవీ ఫీడర్ పరిధిలోని శారదానగర్, బ్యాంకు కాలనీ, వెలమ సంక్షేమ సంఘ భవనం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రధాన కూడళ్లలో సోలార్ లైట్ల ఏర్పాటు



**నర్సీపట్నం, జూన్ 25, మేజర్‌న్యూస్:** ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్య కూడళ్లలో సోలార్ లైట్ల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు. సోలార్ లైట్లు విద్యుత్తు లేని సమయంలో కూడా వెలుగునిస్తాయని, ప్రజలకు రాత్రి సమయంలో భద్రత కల్పించేందుకు వీటిని అమర్చనున్నారు. ఈ క్రమంలో అబీద్ సెంటర్, శ్రీ కన్య సెంటర్, పెద్దబొడ్డేపల్లి, ఐదు రోడ్ల జంక్షన్, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, బలిఘట్టం తదితర అవసరమైన ప్రాంతాల్లో, పరిసర ప్రాంతాల్లో మొత్తం సుమారు 50 సోలార్ లైట్లు ఏర్పాటు చేయనున్నారు. బుధవారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మున్సి పల్ కమిషనర్ జంపా సురేంద్ర, ఏఈ రవి ఆధ్వర్యంలో ఫిలిప్స్ కంపెనీకి చెందిన 4000 లూమెన్స్ సామర్థ్యం గల 25 వాట్ల సోలార్ లైట్ల నమూ నాను స్పీకర్ అయ్యన్నపాత్రుడు పరిశీలించారు. ప్రభుత్వ విభాగాల సమన్వ యంతో ఈ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని స్పీకర్ ఆదేశించారు.

## సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

**:ఏపీ రోడ్లో డెవలప్మెంట్ చైర్మన్ ప్రగడ**




**అచ్యుతాపురం, జూన్ 25, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్టు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. అమరావతి సచివాలయంలో సీఎం, మంత్రులతో సమావేశమయ్యారు. అనంతరం ఏపీ ఆర్టీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ప్రగడ తులసి రావు సీఎం చంద్రబాబునాయుడిని కలుసుకుని, ఎలమంచిలి నియోజకవర్గ, అచ్యుతాపురం సెజ్ సమస్యలపై నివేదికను అందజేశారు. త్వరలో మీ సమస్యలు పరిష్కరించి ఎలమంచిలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ హామీ ఇచ్చారని ప్రగడ నాగేశ్వరరావు చెప్పారు.

## యాక్సిడెంట్లో మరణించిన కార్మికుడు కుటుంబానికి లారీ ఓనర్స్ కార్మికులు ఆర్థిక సహాయం



**అచ్చుతాపురం, జూన్ 25, మేజర్‌న్యూస్:** మండలంలో గొర్ల ధర్మవరం గ్రామానికి చెందిన అప్పికొండ అప్పారావు ఇటీవలే లారీ ప్రమాదంలో మరణించిన సంఘటన చోటు చేసుకుంది 6/6/2025 తేదీన ఏసియన్ పెయింట్ కంపెనీ దగ్గర యాక్సిడెంట్ అయ్యి మరణించడం జరిగింది. ఐ ఓ సి ఎల్ కంపెనీ సంబంధించిన ట్యాంకర్ యూనియన్ వాళ్లు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద 61000/ రూపాయలు కంపెనీ ఎంప్లాయిస్. అలాగే లారీ యూనియన్ వాళ్లు కార్మికులందరూ కలిసి ఈ ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొర్రె అశ్విని నూకరాజు లారీ అసోసియేషన్ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం పవర్ కట్



**రావికమతం, జూన్ 25, మేజర్‌న్యూస్:** తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఇష్టన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు బుధవారం తెలిపారు. రాజాం నుంచి రావికమతం వరకు ఉన్న 33 కెవి విద్యుత్ లైన్ పై వాలిపోయిన చెట్ల కొమ్మలు తొలగించేందుకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కారణంగా తట్టబంద, గొంప, గుడ్డిప, తోటకూర పాలెం, ఎల్ ఎన్ పురం తదితర గ్రామల లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వేచలం పి హెచ్ సిలో ఇద్దరు వైద్యులు నియమకం



**దేవరాపల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని వేచలం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇద్దరు వైద్య అధికారులు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. పీ హెచ్ సీ వైద్యాధికారులుగా సిహెచ్ శకుంతల, రమేష్ బాబును నియమించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శకుంతల వడ్డాది పీ హెచ్ సీ నుంచి రాగా, రమేష్ బాబు పెదగంట్యాడ పి హెచ్ సి నుంచి వచ్చారు. ఇదివరకు ఇక్కడ వైద్య అధికారిగా పనిచేసిన బి.హారిక విశాఖపట్నం ఎన్ సి డి సి డి ప్రోగ్రాం ఆఫీసర్గా బదిలీపై వెళ్లగా, మరో వైద్య అధికారి డాక్టర్ గోవిందరెడ్డి పీజీ సీటు రావడంతో వెళ్ళిపోయారు. తాజాగా ఇద్దరు వైద్యులు బదిలీపై ఇక్కడకు వచ్చారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70వవార్షికోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం



**సబ్బవరం, జూన్ 25, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి 70వ వార్షికోత్సవం సందర్భంగా సబ్బవరం ఎస్.బి.ఐ బ్యాంకులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బి .ఏ.రావు(అడ్వకేట్) రక్తదానం చేయడం జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ సెక్రటరీ పైలా ప్రసాదరావు మాట్లాడుతూ.. సబ్బవరం ఎన్డీఏ కూటమి నాయకులు రక్తదానం చేయడం వల్ల ఎంతమంది ప్రాణాలను కాపాడవచ్చు అని అన్నారు. అంతేకాకుండా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కూడా రక్తదానం చేయడం జరిగింది. గతవారం అనకాపల్లి బ్రాంచ్ లో 70వ వార్షికోత్సవం జరుపుకున్నట్లు తెలిపారు. అలాగే రేపు పాడేరు ,అరకులో 70వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ,ఎంపీ, కలెక్టర్ హాజరవుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారని ప్రసాదరావు తెలిపారు.

## ఘనంగా గ్రామ దేవతల సంబర మహోత్సవాలు



**టెక్కలి, జూన్ 25, మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక ఆంజనేయపురం గ్రామంలో మూడు రోజులపాటు శ్రీశ్రీశ్రీ పాలపోలమ్మ తల్లి, పాతపట్నం అమ్మ తల్లి గ్రామదేవతల సంబర మహోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా జరిగాయి. గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు గ్రామ దేవతల సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటి రోజు దేవర తెచ్చుట నుండి గ్రామంలో ప్రతి ఇంటింటా పండగ వాతావరణం మొదలైంది. ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొరాటాలతో చల్లదనాన్ని చేసుకున్నారు. మూడు రోజులు పాటు వివిధ కార్యక్రమాలతో అమ్మవారు ఘటంలతో ఊరేగింపు కార్యక్రమాలు జరిపారు. అనంతరం అమ్మవారికి మొక్కులను చెల్లించుకుని తన కుటుంబ సభ్యులకు విందు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు పంట మార్పిడిపై అవగాహన సదస్సు



**కోటబొమ్మాళి, జూన్ 25, మేజర్‌న్యూస్:** బుధవారం మండలం వాంద్రాడ సచివాలయంలో రైతులకు పంట మార్పిడిపై అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి ఎస్. గోవిందరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో రైతులకు ఎక్కువ నికర ఆదాయం ఇచ్చే ఉద్యానవన పంటలపై రైతులు దృష్టి సారించాలని అన్నారు. వరి పంటలో నికర ఆదాయం తక్కువగా ఉండడంతో పాటు నీటి వినియోగం కూడా ఎక్కువగా ఉంటుందని, అందుకే తక్కువ నీటి వినియోగం, ఎక్కువ నికర ఆదాయం ఇచ్చే మునగ, బొప్పాయి. అరటి, ఆయిల్‌పామ్ వంటి ఉద్యాన పంటల వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. అనంతరం అదే గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి పంటలో విత్తనశుద్ధి, కలుపు యాజమాన్యం పై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్ల అప్పలనాయుడు, ఏఈవో డి. మధుకిరణ్, రైతులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో రేపు ప్రత్యేక పూజలు

**పరవాడ, జూన్ 25, మేజర్‌న్యూస్:** ఈ బోనంగి గ్రామంలో కొండపై వెలసి ఉన్న భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు అష్టోత్తర కళశాభిషేకం జరుపబడుతుంది .కావున భక్తులందరూ ఆలయానికి విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆలయ కమిటీ చైర్మన్ బుగిడి రామ గోవిందరావు తెలియజేశారు.

## శాఖాంబరిగా కొత్తమ్మతల్లి



**కోటబొమ్మాళి, జూన్ 25, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కొత్తమ్మతల్లిని శాఖాంబరి అమ్మవారి రూపంలో పలు రకాల కూరగాయలతో బుధవారం సాయంత్రం అలంకరించారు. ఆషాడమాసంలో శాఖాంబరి అమ్మవారు వెలిచారని ఈ రూపంలో ఉన్న అమ్మవారిని గురువారం దర్శించుకున్న వారికి సుఖశాంతులతో పాటు ఆయుర ఆరోగ్య ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు. అందువల్ల ఈ మాసంలో స్థానిక కొత్తమ్మవారిని ప్రతి యేటాలాగే ఈ యేడాది ఆలయ పూజారి కమ్మకట్టు రాజేష్ భక్తులు సమర్పించిన పలు రకాల కూరగాయలతో అమ్మవారిని శాఖాంబరిగా అలంకరించారు. ఈ రూపంలో ఉన్న కొత్తమ్మతల్లిని దర్శించుకోవాలని భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని క్యూకట్టారు.

## జూన్ 27న పాడేరు ఐటీడీఏ వద్ద ధర్నాను జయప్రదం చేయండి



**చింతపల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్:** పీఎం జన్ మన్ హౌసింగ్ బకాయి సొమ్ము రూ.21 కోట్ల 54 లక్షలు రూపా యలు వెంటనే విడుదల చేయాలని జూన్ 27వ తేదీన పాడేరు ఐటిడిఏ వద్ద నిర్వ హించే, ధర్నా కార్యక్రమం నకు లబ్ధి దారులు అందరూ తరలి రావాలని ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేసారు.చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయ తీ పిసిరిమామిడి గ్రామంలో పి ఎం జన్ మన్ హౌసింగ్ లబ్ధి దారులకు కరపత్రాలు పంచు తూ నిరసన తెలియ జేశా రు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఎం (ప్రధాన మంత్రి) జన్ మన్ స్కీం 2023 న భారత ప్రభుత్వం ప్రారంభిం చిందన్నారు.ఈ పథకంపాడేరు జిల్లాలో అత్యంత వెనుకబడిన పివిటిజి తెగల జీవన ప్రమాణా లు మెరుగు పరచడానికి పక్క గృహాలు మంజూరు చేస్తూ, ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింద న్నారు. ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బకాయి సొమ్ము రూ. 21 కోట్లు 54 లక్షల రూపాయలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, జూన్ 27న పాడేరు ఐటిడిఏ వద్ద నిర్వహించే ధర్నాకు పీఎం జన్ మన్ లబ్ధిదారులు తరలిరావాలని ఆది వాసి గిరిజన సంఘం పిలుపు నిస్తుందన్నారు.ఇల్లు ,.తాగునీరు. రోడ్డు. విద్యుత్. విద్య. వైద్యం. అనేది ప్రాథమిక హక్కు. కేంద్ర .రాష్ట్ర ప్రభు త్వాలు వీటిని విస్మరించి ఆదివాసి ప్రాంతంలో ఉన్న సహజ వనరులను దోచుకు పోవడంలో ఉన్న సరదా ఆదివాసి ప్రజల పట్ల లేదని ఆవేదన వ్యక్తంచేశారు. అత్యంత మారు మూల ప్రాంతంలో నివసిస్తున్న వేలాది మంది పి వి టి జి తెగలకు కనీస వసతులు అందని ద్రాక్ష గా మారిందన్నారు .నేటికీ పాడేరు ఐటీడీఏ పరిధిలో 700 గ్రామాలకు కనీస రోడ్డు సౌక ర్యం లేక వైద్యం కోసం డోలి మోతలే శరణ్యం గా ఉంద న్నారు. ఆది వాసి గిరిజన సంఘం అనేక మార్లు నిర్వ హించిన పోరాట ఫలితంగా పివి టీజీ తెగలకు పీఎం జన్ మన్ పథకం ను ప్రభుత్వం ప్రకటించిందని ,ఇది ఆదివాసు ల విజయమన్నారు అయితే 18,753 మంది లబ్ధి దారులకు రూ. 21 కోట్ల బకాయి సొమ్ము వెంటనే చెల్లించాలనీ. పాడేరు ఐటిడిఏ పరిధిలో సుమారు 28,570 వేలమంది పివి టిజీ జిల్లాకు ఇల్లు మంజూరు చేశారన్నారు. ఒక్కొక్కరికి రూ.3.39 లక్షల రూపాయలు ప్రభుత్వమే కేటాయించిం దనీ, ,కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు పెంచకపోవడంతో పివిటిజీ తెగలు అప్పులు పాలయ్యా రన్నారు. ఇల్లు నిర్మాణ బకా యి సొమ్ము రూ. 21 కోట్లు 54 లక్షలు రూపాయలు ప్రభుత్వం చెల్లించకపోవడం వల్ల ఇల్లు నిర్మాణం పూర్తి కాలేదన్నారు. వర్షాలకు చలి తీవ్రతకు లబ్ధిదారులు తీవ్రమైన ఇబ్బందికి గురవుతున్నా రన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి సొమ్మును వెంటనే చెల్లించాలని కోరుతూ జూన్ 27న పాడేరు ఐటిఐ వద్ద ధర్నాకు వేలాదిమంది పీఎం జన్ మన్ లబ్ధిదారులు తరలిరావాలని ఆదివాసి గిరిజన సంఘం పిఎం జన్ మన్ లబ్ధిదారులకు పిలుపు నిస్తుందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలని 10 లక్షల రూపాయ లకు ఇల్లు నిర్మాణం నిధులు పెంచాలని రాష్ట్ర ప్రభు త్వానికి డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమానికి జన్ మన్ లబ్ధిదారులు పాంగి సత్తిబాబు. పాంగి కొర్ర రవి. పాంగి అప్పల మ్మ. వంతల మేరీ కుమారి . పాంగి రాజు. పాంగి దేవ రాజు కొర్ర లింగరాజు గెమ్మెల వీరబాబు. తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యల పైన అర్జీదారులు దళారీలు నమ్మి మోసపోవద్దు



**బొబ్బిలి, జూన్ 25, మేజర్‌న్యూస్:** రెవిన్యూ సమస్యల పైన ప్రజలు దళారీలను నమ్మి మోసపోవద్దని సమస్యలను స్వయంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ను సంప్రదించి సమస్యలను తెలియజేయాలని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రజలకు న్యాయం చేస్తామని తహశీల్దార్ ఎం శ్రీను తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన రెవిన్యూ సమస్యల పైన సిబ్బందితో దర్యాప్తు చేపట్టి తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేసి తన పరిధిలో లేని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## అంతర్జాతీయ డ్రగ్స్ డే లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**చింతపల్లి, జూన్ 25, మేజర్‌న్యూస్:** చింతపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీ య డ్రగ్స్ డే ను పురస్కరించు కొని స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలుర – 1)లో బుధవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ మేరకు అల్లూరి జిల్లా ఎస్ పి, చింతపల్లి ఏ ఎస్ పి ఆదేశాల మేరకు , సర్కిల్ ఇన్స్ పెక్టర్ సూచనల తో చింతపల్లి ఎస్ఐ వెంక టేశ్వర రావు పర్యవేక్షణ లో జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.మాదక ద్రవ్యాల దుర్వినియోగం, దానివల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని. యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా నిరోధించాల్సిన ఆవశ్యకతను ఎస్ఐ వెంకటేశ్వరరావు ఈ సందర్భం గా వివరించారు. డ్రగ్స్ వల్ల సమాజానికి, వ్యక్తిగత జీవితా లకు కలిగే నష్టాలను ఆయన తెలియజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనాన్ని గడపాలని సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు త్వరలో బహు మతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమా ల ద్వారా విద్యార్థు ల్లో మాదక ద్రవ్యాలపై వ్యతిరేక తను పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడవ చ్చని పేర్కొన్నారు. ఈ కార్య క్రమం లో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామరాజు పడాల్, పాఠశాల ఉపాధ్యా యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద కవులు వాడలో అనధికారక మద్యం సీసాల పట్టివేత



**పూసపాటిరేగ, జూన్ 25, మేజర్ న్యూస్:** భోగాపురం మండలం పెద్ద కౌలువాడలో ఆనాధికారిక గొలుసు దుకాణం పై ఎక్సైజ్ శాఖ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం దాడులను నిర్వహించారు. అనేదికారిక మద్యం దుకాణాన్ని నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతను నుంచి 9 మద్యం సీసాలను 180 ఎం ఎల్ పరిమాణం గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టు రిమాండ్కు తరలించిన ఉన్నట్లు ఎక్సైజ్ సీఐ రవికుమార్ స్పష్టం చేశారు. ఎవరైనా అనధికారిక మద్యం దుకాణాలను నిర్వహించిన, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన అటువంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోనున్నట్లు సీఐ రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్సై చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌కె వైన్ షాపు వద్ద కూలిన స్లాబ్.. తప్పిన ప్రమాదం



**బొబ్బిలి, జూన్ 25: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో మేదర బంద జంక్షన్ వద్ద గల ఆర్ కె వైన్స్ షాపు వద్ద వర్షాలు కారణంగా ముందు ఉన్న డూమ్ తాలూకా స్లాబ్ యొక్క పెచ్చులు ఊడి పడ్డాయి. ఈ సందర్భంలో అదృష్టవశాత్తు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. బుధవారం ఉదయం 11 గంటలకు ఈ సంఘటన జరిగింది. వెనువెంటనే బొబ్బిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. చిన్నం నాయుడు మరియు సబ్ ఇన్స్పెక్టర్ బి. రాముడు గారు మరియు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కూలీలతో అక్కడ ఉన్న రబ్బిషన్ తొలగించి సదరు మద్యం దుకాణాన్ని మూసి వేయడం జరిగింది. మా పై అధికారుల ఆదేశాల మేరకు మరియు గౌరవ బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన సూచన మేరకు సదరు మద్యం దుకాణాన్ని ఒకటి రెండు రోజుల్లో వేరే చోటికి మార్చడం జరుగుతుందని సిఐ చిన్నం నాయుడు చెప్పారు. గత కొద్ది రోజుల క్రితం చుట్టు ప్రక్కల గృహాల యజమానులు వైన్ షాపు పెట్టవద్దని ధర్నాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మార్కెటింగ్ చైర్మన్ పువ్వుల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైన్ షాపు వేరే ప్రదేశానికి తరలించడానికి చర్యలు తీసుకుంటామని సిఐ ప్రకటించడం పట్ల సిఐ కి, ఎమ్మెల్యే బేబినాయన కు కృతజ్ఞతలు తెలిపారు.